RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18 వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:30 SATURDAY,JUNE 27,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :30 శనివారం, జూన్ 27, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..



**ఈ నెల 30తో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం పూర్తి**

-1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు
-ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు
-జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ

తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు మిగతా2లో



అయోధ్య రామ జన్మభూమి విరాళాల సేకరణలో

## రూ. 200 కోట్ల అవినీతి జరిగింది

-యోగి ఆదిత్యనాథ్ సీఎం పదవికి రాజీనామా చేయాలని చామల డిమాండ్
-విరాళాల సొమ్ముతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని మండిపాటు
-మమత, ఠాకరేలకు చెందిన ఎంపీలను ఈ సొమ్ముతోనే కొనుగోలు చేశారని ఆరోపణ

తెలంగాణ పత్రిక : అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల సేకరణలో ఏకంగా రూ. 200 కోట్ల భారీ అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పినప్పటికీ... యూపీ సిట్ పోలీసులు ఆయన సొంత మనుషులనే అరెస్ట్ చేశారని తెలిపారు. కేవలం మిగతా2లో

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి




తెలంగాణ పత్రిక : జూన్ 26: డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం మిగతా2లో

సమాజాన్ని డ్రగ్స్ నాశనం చేస్తాయి.

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమిం చారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, మిగతా2లో

## వెనెజువెలాకు భారత్ భారీ సాయం.. 'ఆపరేషన్ అమిస్తాద్' ప్రారంభం




ఐఏఎఫ్‌కు చెందిన రెండు సీ-17 విమానాల్లో వైద్య సామగ్రి -భీష్మ క్యూబ్‌లు, మందులు, 35 టన్నుల సహాయ సామగ్రి -బయలుదేరిన 41 మంది వైద్య బృందం -235కు చేరిన మృతుల సంఖ్య -వేలాది మంది గల్లంతు -వెనెజువెలాకు అండగా ఉంటామని భారత్ హామీ

## కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల



-ఆగస్టు నాటికి ఫ్యాక్టరీ ఆరంభమయ్యే విధంగా పనులు వేగవంతం చెయ్యాలని మంత్రి ఆదేశాలు
-పామాయిల్ సాగు తెలంగాణ రైతాంగానికి వరం ..మంత్రి తుమ్మల

తెలంగాణ పత్రిక ఖమ్మం : పామాయిల్ సాగు తెలంగాణ రైతాంగానికి వరంగా మారిందని దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా తెలంగాణ రాష్ట్రం మారనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గం వేంసూర్ మండలం కల్లూరు గూడెం వద్ద కొత్తగా నిర్మాణం చేస్తున్న పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పామాయిల్ సాగు మిగతా2లో



## ఫిలిప్పీన్స్‌లో మరో భారీ భూకంపం..

-దక్షిణ ఫిలిప్పీన్స్‌ను వణికించిన భూకంపం
-మిండనావోలో 6.5 తీవ్రతతో ప్రకంపనలు
-ఎత్తైన ప్రాంతాలకు పరుగులు తీసిన ప్రజలు

## 27 రోజుల జైలు నిర్బంధం తర్వాత.. కేటీఆర్‌ను కలిసిన బాల్క సుమన్



-సింగరేణిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసు
-చంచల్‌గూడ జైల్లో 27 రోజులు ఉన్న బాల్క సుమన్
-బాల్క సుమన్‌కు ధైర్యం చెప్పిన కేటీఆర్

## రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు...

## స్నేహితుడి బర్త్‌డే పార్టీకి వెళ్లి... లండన్‌లో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి



-లండన్‌లో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి
-కామారెడ్డి జిల్లాకు చెందిన సావుసాని శ్రీనాథ్ రెడ్డిగా గుర్తింపు

## తుంగభద్ర జలాలు: రేవంత్ సర్కార్‌పై రాంచందర్ రావు ఫైర్

తుంగభద్ర నీటి వాటాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వాలన్న బీజేపీ
తెలంగాణకు రావాల్సిన నీటిలో భారీగా కోత పడుతోందన్న రామచందర్ రావు
సర్ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యల మీద విమర్శ



తెలంగాణ పత్రిక : తుంగభద్ర ప్రాజెక్టు నుంచి తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టతనివ్వాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్‌తో జరిగిన చర్చల్లో ఏయే అంశాలను ప్రస్తావించారో వివరాలను బహిర్గతం చేయాలని మిగతా2లో

# డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు

తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవలే కేంద్ర సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ ఆయన్ను పేరెంట్ కేడర్‌కు బదిలీ చేసింది. మూడు రోజుల క్రితం ఆయన కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కే. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సంజయ్ జాజును రాష్ట్ర తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

# అయోధ్య రామ జన్మభూమి విరాళాల సేకరణలో రూ. 200 కోట్ల అవినీతి జరిగింది

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల సేకరణలో ఏకంగా రూ. 200 కోట్ల భారీ అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పినప్పటికీ... యూపీ సిట్ పోలీసులు ఆయన సొంత మనుషులనే అరెస్ట్ చేశారని తెలిపారు. కేవలం చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను పదవుల నుంచి తప్పించి బీజేపీ చేతులు దులుపుకుంటే సరిపోదని, ఈ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని, దేవుడి కోసం సేకరించిన విరాళాల సొమ్ముతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని చామల మండిపడ్డారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి చెందిన 20 మంది ఎంపీలను, మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రేకు చెందిన ఆరుగురు ఎంపీలను ఒక్కొక్కరికీ రూ. 75 కోట్లు ఇచ్చి కొనుగోలు చేయడానికి ఈ రాముడి సొమ్మునే వాడారంటూ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కాపాడారని... ఇప్పుడు చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను కేవలం పదవుల నుంచి తప్పిస్తే సరిపోదని అన్నారు.

# తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమితులయ్యారు. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలను కూడా కేటాయించింది. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు కాగా.. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించగా.. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. చేనేత, హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్‌కు ఆ శాఖలోనే మరికొన్ని అదనపు బాధ్యతలను కేటాయించగా.. అదే శాఖకు జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే.. హెచ్ఎండీఏ (నవీణూ) జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళను, తెలంగాణ రెడ్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీని నియమించారు. ఆర్అండ్‌బీ (=ఒడీ) స్పెషల్ సెక్రటరీగా గంగాధర్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా టి.వెంకన్నను నియమించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన టూరిజం డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్‌ను నియమించారు.

**సీఎం ముఖ్య సలహాదారుగా కె. రామకృష్ణారావు నియామకం..**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 30న పదవీ విరమణ చేయనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును ముఖ్యమంత్రికి అడ్వైజర్ ఓ ఎక్స్-అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం. 912 జారీ చేసింది. పరిపాలనలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని వినియోగించుకునేందుకు రిటైర్మెంట్ రోజే ప్రభుత్వం ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకానికి సంబంధించిన నిబంధనలు, షరతులను విడిగా జారీ చేస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల

శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గం వేంసూర్ మండలం కల్లూరు గూడెం వద్ద కొత్తగా నిర్మాణం చేస్తున్న పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పామాయిల్ సాగు విస్తరణలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగులో ఉండగా నూనె గింజలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 36 శాతం సాగు విస్తరణతో దేశంలోనే తెలంగాణ తొలి స్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది భారత దేశం వంట నూనెల దిగుమతులు కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి నూనెలు దిగుమతి చేసుకునే పరిస్థితులు ఉండగా కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ఇంపోర్ట్ టాక్స్ 44 శాతం పెంచితే దేశీయంగా రైతాంగానికి మద్దతు ధరలు పెరుగుతాయని స్వయం సమృద్ధి సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ టాక్స్ పెంచాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు ప్రహ్లాదజోషి లను ఇటీవల డిల్లీలో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ప్రస్తుతం పామాయిల్ ఫ్రూట్ బంచ్ టన్ను గెలలు ధర 23,852 రూపాయలు ఉందని, కనీస గ్యారంటీ ధర పాతిక వేల రూపాయలు గా కేంద్రం ప్రకటించాలని కోరినట్లు గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఉండగా సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులో ఉండగా ఖమ్మం జిల్లాలో కల్లూరు గూడెం ..కొణిజర్ల గద్వాల జిల్లా బీచ్ పల్లి ములుగు జిల్లా ఇంచర్ల పెద్దపల్లి వనపర్తి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు మాసంలో రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా అధికారులు కృషి చెయ్యాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రైతు భరోసా రైతు భీమా పథకం ఉచిత విద్యుత్ సరఫరా తో పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ చేస్తే తెలంగాణ లో గ్రీన్ కవర్ పెరగటంతో పాటు రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో పామాయిల్ సాగు ముఖ్య భూమిక వహించ నున్నని అని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా రైతులు పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి తుమ్మల రైతాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 27 రోజుల జైలు నిర్బంధం తర్వాత.. కేటీఆర్‌ను కలిసిన బాల్క సుమన్

ఈ కేసుల వల్ల ఆయన ఏకంగా 27 రోజుల పాటు జైల్లో గడపాల్సి వచ్చింది. కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా... తన జైలు అనుభవాలు, తదుపరి న్యాయపోరాటం గురించి చర్చించారు. ఈ కష్టకాలంలో పార్టీ తనకు అండగా నిలిచినందుకు కేటీఆర్‌కు థాంక్స్ చెప్పారు. బాల్క సుమన్‌ను కేటీఆర్ ఆత్మీయంగా హత్తుకుని, ధైర్యం చెప్పారు.



# స్నేహితుడి బర్త్‌డే పార్టీకి వెళ్లి... లండన్‌లో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి

ఉన్నత విద్య కోసం లండన్ వెళ్లిన తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లాకు చెందిన సావుసాని శ్రీనాథ్ రెడ్డి (25) మరణవార్త స్వగ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన శ్రీనాథ్ రెడ్డి, గతేడాది ఉన్నత చదువుల కోసం యూకే వెళ్లాడు. అక్కడ లీసెస్టర్ యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం స్నేహితుడి పుట్టినరోజు వేడుకకు హాజరై, రాత్రి అక్కడే బస చేశాడు. మరుసటి రోజు ఉదయం ఎంతసేపటికీ నిద్రలేవకపోవడంతో స్నేహితులు గమనించగా, అప్పటికే అచేతనంగా పడి ఉన్నాడు. ఈ విషయాన్ని స్నేహితులు వెంటనే శ్రీనాథ్ తల్లిదండ్రులైన మధుసూదన్ రెడ్డి, మంజులకు, బంధువులకు తెలియజేశారు. ఉజ్వల భవిష్యత్తు కోసం విదేశాలకు పంపిన కుమారుడు విగతజీవిగా మారాడన్న వార్తతో వారు గుండెలవిసేలా రోదిస్తున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని వారు వేడుకుంటున్నారు.

# తుంగభద్ర జలాలు: రేవంత్ సర్కార్‌పై రాంచందర్ రావు ఫైర్

కర్ణాటకలోని హోసపేటలో ఉన్న తుంగభద్ర డ్యామ్‌కు ఇటీవల 33 కొత్త స్పిల్‌వే గేట్లను అమర్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ముఖ్యమంత్రులతో పాటు కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్ హాజరయ్యారు. గేట్ల ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే తెలంగాణకు దక్కాల్సిన నీటి కేటాయింపులపై కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని రామచంద్రరావు సూచించారు. రెండు కీలక ప్రాజెక్టుల కింద తెలంగాణకు 15.9 టీఎంసీల నీరు రావాల్సి ఉండగా, అధికారిక లెక్కల ప్రకారం కేవలం 5 టీఎంసీలు మాత్రమే అందుతున్నాయని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి దక్కాల్సిన వాటా కంటే తక్కువ నీటికి గతంలో కేసీఆర్ సంతకం చేశారని ఆయన ఆరోపించారు. 'సర్' ప్రక్రియపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను రామచందర్ రావు తీవ్రంగా ఖండించారు. బీజేపీ ఐడీ కార్డు ఉంటేనే 'ఎస్ఐఆర్' చెల్లుతుందా? పాస్‌పోర్ట్ చెల్లదా? అని ఒవైసీ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు. పాస్‌పోర్ట్ అనేది ట్రావెల్ డాక్యుమెంట్ మాత్రమేనని, అది పౌరసత్వానికి నిరూపణ కాదని 2013లో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా గుర్తు చేశారు. దలైలామా వద్ద కూడా ఎల్లో పాస్‌పోర్ట్ ఉందని, అంతమాత్రాన ఆయనకు భారత పౌరసత్వం ఉన్నట్లు కాదని పేర్కొన్నారు. 'సర్' ప్రక్రియలో గుర్తింపు కోసం 12 రకాల ధృవీకరణ పత్రాలను సమర్పించే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఫిలిప్పీన్స్‌లో మరో భారీ భూకంపం..

దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని మిండనావో ప్రాంతంలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం, శుక్రవారం రాత్రి ఏడున్నర గంటల సమయంలో రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రతతో ఈ శక్తివంతమైన ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో భయాందోళనకు గురైన తీరప్రాంత ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చి, ముందుజాగ్రత్త చర్యగా ఎత్తైన ప్రదేశాలకు పరుగులు తీశారు. అమెరికా జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్), జర్మన్ రీసెర్చ్ సెంటర్ (జీఎఫ్‌జెడ్) నివేదికల ప్రకారం, దవావో రీజియన్‌లోని సారంగానికి 34 కిలోమీటర్ల దూరంలో, భూ అంతర్భాగంలో సుమారు 42 నుంచి 52 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూకంపం ధాటికి దవావో నగరంలోని భవనాలు కంపించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే, ఈ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు ప్రస్తుతానికి ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు.

# రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు...

ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తరచూ చేపడుతున్న విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ మేరకు 'మిస్సింగ్ రాహుల్ (లాపతా రాహుల్)' పేరుతో సరికొత్త పోస్టర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆయన పర్యటనల కోసం చేస్తున్న ఖర్చులపై ప్రశ్నలు సంధిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఈ క్యాంపెయిన్‌ను ఉద్ధృతం చేసింది. ఈ ప్రచారంలో భాగంగా పలు సినిమా పోస్టర్లను మార్ఫింగ్ చేస్తూ బీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. "ఛడ్ దే ఇండియా", "రాహుల్ ఇన్ పారిస్", "పరదేశ్" వంటి పేర్లతో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాను 'పర్యటనల నేత'గా మార్చాలని కొందరు బీజేపీ అధికార ప్రతినిధులు ఎద్దేవా చేశారు. ఢిల్లీ బీజేపీ యూనిట్ "స్వదేశ్ వర్సెస్ పరదేశ్" పేరుతో పోస్టర్ విడుదల చేయగా, గోవా బీజేపీ రాహుల్ గాంధీ థాయ్‌లాండ్‌లో విహారయాత్ర చేస్తున్నారా? అంటూ ప్రశ్నించింది. బీజేపీ నేతలు షెహజాద్ పూనావాలా, ఆర్పీ సింగ్ వంటి వారు రాహుల్ పర్యటనల ఖర్చు, పారదర్శకతపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు సుమారు 55 సార్లు విదేశీ పర్యటనలు చేశారని, వీటికి దాదాపు రూ.60 కోట్లకు పైగా ఖర్చయి ఉండవచ్చని వారు అంచనా వేశారు.

# వెనెజువెలాకు భారత్ భారీ సాయం.. 'ఆపరేషన్ అమిస్తాద్' ప్రారంభం

వరుస భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అండగా నిలిచింది. బాధితులకు అత్యవసర సాయం అందించేందుకు 'ఆపరేషన్ అమిస్తాద్' (స్పానిష్‌లో అమిస్తాద్ అంటే స్నేహం) పేరుతో ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ-17 గ్లోబ్‌మాస్టర్ విమానాల్లో వైద్య బృందం, భీష్మ క్యూబ్‌లు, మందులు, ఇతర సహాయ సామగ్రిని పంపింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. వెనెజువెలా ప్రజలకు ఈ క్లిష్ట సమయంలో భారత్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సహాయక బృందంలో 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన 41 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది వైద్యులు ఉన్నారు. అత్యవసర వైద్యం, శస్త్రచికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందించేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. విదేశాంగ శాఖ అందించిన సుమారు ఆరు టన్నుల వైద్య సామగ్రి కూడా వెంట తీసుకెళ్లారు. అలాగే ఆరోగ్య మైత్రి ప్రాజెక్టు కింద రూపొందించిన రెండు భీష్మ క్యూబ్‌లను కూడా పంపించారు. ఇవి విపత్తుల సమయంలో తాత్కాలిక ఆసుపత్రులుగా ఉపయోగపడే ఆధునిక వైద్య యూనిట్లు.

# డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీల పేరిట పోలీసుల విచ్చలవిడి వసూళ్లు: వాహనదారుల ఆగ్రహం

చండూరు తెలంగాణ పత్రిక జూన్ 26

చండూరులో డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీల పేరిట పోలీసులు సామాన్య వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ, విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీకెండ్స్ (వారాంతాల్లో) మాత్రమే కాకుండా, సాధారణ రోజుల్లో కూడా అర్ధరాత్రి దాటిన తర్వాత ముసుగులో జరుగుతున్న ఈ "వసూళ్ల పర్వం"పై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం వాహనదారుల రక్షణకే అయినప్పటికీ,




క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంది. మద్యం సేవించని వారిని సైతం, బ్రీత్ అనలైజర్‌లో సాంకేతిక లోపాలు చూపించి భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కేసుల భయం – స్పాట్ సెటిల్మెంట్లు: కోర్టుల చుట్టూ తిరగలేక, వాహనాలు సీజ్ అవుతాయనే భయంతో వాహనదారులు అడిగినంత ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రశీదులు లేని వసూళ్లు: ఆన్‌లైన్ చలాన్లు వేయడానికి బదులు, "వ్యక్తిగత సర్దుబాట్లు" (గూగుల్ పే, ఫోన్ పే లేదా నగదు) చేసుకుంటేనే వాహనాలను వదిలిపెడుతున్నట్లు తెలుస్తోంది. వాహనదారుల ఆవేదన డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పారదర్శకంగా, బాడీ కెమెరాల నిఘాలో నిర్వహించాలని, అక్రమ వసూళ్లకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# మనసున్న మారాజు మా కలెక్టర్ అని అంటున్న జిల్లా ప్రజలు

-మేడిపల్లి విద్యార్థినుల వసతిగృహం సమస్యను పర్యటనలో గుర్తించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

-వెంటనే స్పందించి రూ.20 లక్షల మంజూరు చేసిన కలెక్టర్.

మేడిపల్లి మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 26

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు మౌలిక వసతుల కల్పనకు జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీఎఫ్) నిధుల నుంచి 20 లక్షల పరిపాలనా అనుమతిని మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం ప్రొసీడింగ్స్ జారీ చేశారు.జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా మేడిపల్లి కేజీబీవీని సందర్శించిన సందర్భంగా విద్యార్థినులు ఎదుర్కొంటున్న డార్మిటరీ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్



దృష్టికి తీసుకువచ్చారు.విద్యార్థినులు తగిన వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. కేజీబీవీల్లో మౌలిక వసతుల బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. మేడిపల్లి కేజీబీవీలో అదనపు మౌలిక వసతులు, ముఖ్యంగా డార్మిటరీ సౌకర్యాల అభివృద్ధి కోసం జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. మంజూరైన నిధులతో విద్యార్థి నులకు అవసరమైన అదనపు మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని అమలు సంస్థకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి విద్యార్థినుల వినియోగానికి అందుబాటు లోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో విద్యా సంస్థల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి దశలవారీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 3కే రన్

-జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్,ఎమ్మెల్యే సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 26

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ 3ఖ రన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా అధికారులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివేకానంద స్టేడియం నుంచి ప్రారంభమైన 3 కె రన్‌ను జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ మీదుగా ఐఎంఏ హాల్ వరకు కొనసాగిన ఈ రన్‌లో వందలాది మంది యువత ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై తమ వంతుపాత్ర నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీసే అత్యంత ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి




సారించాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగంపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో



పాల్గొన్న వారందరూ "డ్రగ్స్‌కు నో చెప్పుదాం ఆరోగ్యవంతమైన,సురక్షితమైన సమాజాన్ని నిర్మిద్దాం" నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం 3కె రన్‌లో విజేతలుగా నిలిచిన యువతకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సావిండ్ల వాణి శ్రీనివాస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, వైద్యులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల తొలి బోనం జాతర ప్రచార పాంప్లెట్ ఆవిష్కరణ

కొత్తగూడెం జూన్ 26 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్టమైసమ్మ ఆలయం వద్ద నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల తొలి బోనం జాతరకు సంబంధించిన ప్రచార పాంప్లెట్‌ను పెద్దల సమక్షంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జూలై 16, 2026 గురువారం ఉదయం 11 గంటలకు లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్‌లోని శ్రీ శ్రీ శ్రీ కనకాల కట్టమైసమ్మ ఆలయంలో ఈ బోనం జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంత్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, ఉత్సవ కమిటీ కన్వీనర్ అడాల గణేష్, మహిళా కన్వీనర్ మల్లెల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కుమ్మర వృత్తికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం




ఉందని, మట్టి పాత్రలు, మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల తొలి బోనం జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఐఆర్ ఇంటింటా సమగ్ర సర్వే ఆకస్మికంగా తనిఖీ

-ఆర్.డి.ఓ.రవీందర్ రెడ్డి

పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 26.

పోతంగల్ మండలంలోని కరేగాం గ్రామంలో బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి ఎస్.ఐ.ఆర్. "(సార్)" ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా కోటగిరి, కరేగాం గ్రామాలను అకస్మితంగా తనిఖీ చేశారు. బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటా సర్వే యానిమేషన్ ఫారాలను పరిశీలించారు. గ్రామాలలోని కుటుంబాల యజమానులను కలిసి ఓటు హక్కు ఉన్న ప్రతి వ్యక్తికి ఎస్ఐఆర్ ఫారాలను అందజేసి వారి పేర్లను నమోదు చేసుకోవాలని బాన్సువాడ ఆర్డిఓ రవీందర్ రెడ్డి బిఎల్ఓ లకు ఆదేశించారు. ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా కుటుంబంలో ఉన్న ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తుల పేర్లను నమోదు చేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరహరి సునీల్ అధికారులు తహసీల్దార్ చింతల సందీప్ సూపర్వైజర్ భూషణ్ బిఎల్ఓ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ బిడ్ తండాలో కార్డెన్ సెర్చ్

-యువత మత్తు పదార్థాలు దూరంగా ఉండాలి




ముధోల్:26జూన్(తెలంగాణ పత్రిక)

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండ లో శు క్రవారం వేకువజాము పోలీసులచే ఇంటింటికి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ .. ప్రజలకి రక్షణ, భద్రత భావం కల్పించాలనే ఉద్దేశంతో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే సమాచారం అందించాన్నారు. దీంతో సరియైన ధ్రువీకరణ పత్రాలు లేని మోటార్ సైకిల్ 73, త్రి వీలర్ 1వాహనాలను సీజ్ చేశారు.ఆర్సి, ఇన్సూరె న్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ , లోకేశ్వరం, తానూర్ ఎస్సైలు బిట్ల పెర్సిస్, అశోక్, తానూర్ ఎస్ ఐ జుబేర్ ,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

-సర్పంచ్ ప్రవీణ్ కుమార్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 26

చిన్నశంకరంపేట అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. చందంపేట గ్రామానికి చెందిన తాటికొండ సిద్ధిరాములు, ఉప్పలపు యోగేశ్వర్, కుమ్మరి వెంకటలక్ష్మి లకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో లక్ష 18 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశానన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు, వార్డు సభ్యులు భూపాల్ రామకృష్ణ, నాయకులు స్వామి, పెంట స్వామి, నవీన్, నాగరాజు, ఆంజనేయులు, కుమార్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల ఓట్లను కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యం

-ఏఐయూడబ్ల్యూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 26.



రాష్ట్రంలో సామాన్య ప్రజలు, అసంఘటిత రంగ కార్మికుల ఓట్లను కాపాడటమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని ఏఐయూ డబ్ల్యూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 90 లక్షల మంది ఓటర్ల రికార్డుల్లో తప్పులు ఉన్నట్లు ఎన్నికల సంఘం గుర్తించిందని ఆయన తెలిపారు. దీనిని సాకుగా చూపి అర్హులైన పేదలు, అసంఘటిత కార్మికుల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించేందుకు కుట్రలు జరిగే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు అసంఘటిత కార్మిక సంఘాల ప్రతినిధులు తక్షణమే అప్రమత్తం కావాలని కొడాలి సురేష్ పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, హామాలీలు, రోజువారీ కూలీలు లాంటి అసంఘటిత రంగ కార్మికుల ఓట్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుంచి తొలగిపోకుండా బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. జూలై 24 వరకు బిఎల్ఓలు నిర్వహించే ఇంటింటి సర్వేలో రెండు ఎన్యుమరేషన్ ఫారాలను నింపాలని, అందులో రెండవ కాపీని ఓటరు తప్పనిసరిగా రసీదుగా తన వద్ద ఉంచుకునేలా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కొడాలి సురేష్ పిలుపునిచ్చారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవాలకు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి ఆహ్వానం

-ఆహ్వాన పత్రిక అందజేసిన వెల్దుర్తి గౌడ సంఘం నాయకులు



వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 26 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ 11వ వార్షిక మహోత్సవాలకు రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డిని గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి, మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే వార్షికోత్సవాల్లో శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణ మహోత్సవం, బోనాల ఊరేగింపు, గౌరమ్మ కార్యక్రమం, ప్రత్యేక పూజలు, అలాగే వివిధ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లవాగు చెరువు ఆక్రమణలు తొలగించి తూము మరమ్మతులు చేపట్టాలి: ఎమ్మెల్యేకు జగ్గారం గ్రామస్తుల వినతి

దమ్మపేట తెలంగాణ పత్రిక, జూన్ 26







జగ్గారం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లవాగు చెరువు (ప్రాజెక్టు)లో ఆక్రమణలు తొలగించి, తూము మరమ్మతులు చేపట్టి చెరువును పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి ప్రధాన సాగునీటి ఆధారమైన పల్లవాగు చెరువు గత కొన్ని సంవత్సరాలుగా పూడికతో నిండిపోవడంతో పాటు ఆక్రమణలకు గురైందని, తూము కూడా దెబ్బతినడంతో రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వివరించారు. చెరువును వెంటనే ప్రక్షాళన చేసి, ఆక్రమణలను తొలగించి, తూము మరమ్మతులు చేపడితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కోరారు. ఈ సందర్భంగా మండలం నరసింహారావు ఎమ్మెల్యేను కలిసి గ్రామ సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చెరువు అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యపై సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మీద దృష్టి ప్రచారాలు నమ్మవద్దు

చేగుంట. 26/06/2026 (తెలంగాణ పత్రిక)



మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని ఇబ్రహీంపూర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ మాట్లాడారు కావున గత సంవత్సరంలో ఇబ్రహీంపూర్ కు ఇందిరమ్మ ఇల్లు 20 రావడం జరిగింది అందులో భాగంగా 4 ఇందిరమ్మ ఇండ్లు కంప్లీట్ అవ్వగా మరియు 6 ఇందిరమ్మ ఇండ్లు వివిధ నిర్మాణ దశలో 1 ఇందిరమ్మ ఇల్లు పెండింగ్లో ఉండగా మరియు 9 ఇందిరమ్మ ఇల్లు షేర్ వాల్ కాంట్రాక్ట్ కు ఇవ్వడం జరిగింది ఇందిరమ్మ లబ్ధిదారులు మా వద్ద డబ్బులు లేకపోవడం వల్లనే కాంట్రాక్టుకు ఇవ్వడం జరిగిందని లబ్ధిదారులు తెలియజేయడం జరిగింది ఇందులో ఎవరి బలవంతం లేదు మా ఇష్టపూర్వకంగానే కాంట్రాక్టు బేస్ కు అప్పగించామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలియజేయడం జరిగింది మరియు కాంట్రాక్టు వారు బిల్లులు తీసుకొని పరారు అయినరు అని చెప్పడం ఆ వాస్తవం తప్పుడు ప్రచారాలు చేయవద్దని మరియు. డి ఈ. మరియు.ఏఈ. వీరికి ఎలాంటి సంబంధం లేదు అని మరియు ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేసిన అటువంటి వారి మీద ఇకమీదట కఠిన చర్యలు తీసుకోబడుతాయి. ఇట్లు.డి ఈ. యాదగిరి మరియు ఇబ్రహీంపూర్ ఇందిరమ్మ లబ్ధిదారులు వివరించడం జరిగింది

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరలింపుపై మూడు గ్రామాల ప్రజల ఆగ్రహం

-మా బడి మాకే కావాలి.. నీరుకుళ్ల క్రాస్ వద్ద వంటా-వార్పుతో నిరసన
-జాతీయ రహదారిపైకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

ఆత్మకూర్: జూన్ 26 :(తెలంగాణ పత్రిక)



ఆత్మకూరు మండలం నీరుకుళ్ల క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను యథాతథంగా నీరుకుళ్లలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నీరుకుళ్ల, పెంచికలపేట, కేశవాపూర్ గ్రామాల ప్రజలు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. మహిళలు, యువకులు, పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని నీరుకుళ్ల క్రాస్ వద్ద వంటా-వార్పు నిర్వహిస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. "మా బడి మాకే కావాలి", "పిల్లల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు", "గ్రామానికి మంజూరైన పాఠశాలను తరలించవద్దు" అంటూ నిరసనకారులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను పెద్దాపూర్‌కు తరలించే ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామానికి మంజూరైన విద్యా సంస్థను ఇతర ప్రాంతానికి తరలించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనను మరింత ఉధృతం చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించేందుకు నిరసనకారులు ముందుకు సాగగా, ముందస్తు జాగ్రత్తగా భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు వారిని అడ్డు కున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెల కొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచే సుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి జాతీయ రహదారిపైకి ఎవరినీ వెళ్లనివ్వలేదు

## ఐకెపి పీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి రూ.18 వేల కనీస వేతనం అమలు చేయాలి: సీఐటీయూ

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 26





ఐకెపి పీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, నెలకు రూ.18,000 కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం దమ్మపేటలోని సీఐటీయూ కార్యాలయంలో ఐకెపి వీవోఏల మండల కమిటీ సమావేశం ధనలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు, బ్యాంకుల ద్వారా రుణాల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఐకెపి వీవోఏలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సేవలకు తగిన గుర్తింపు, వేతనాలు లభించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కనీస వేతనాలను సవరిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నైపుణ్యం కలిగిన కార్మికులకు నెలకు రూ.18,000 వేతనం నిర్ణయించిందని, అదే విధంగా ఐకెపి వీవోఏలకు కూడా రూ.18,000 కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలను ప్రభుత్వమే పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం బాధాకరమని, ఈ పరిస్థితిని ప్రశ్నిస్తూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఐకెపి వీవోఏల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా నిర్వహించిన ఆందోళనల ఫలితంగా గుర్తింపు కార్డులు, డ్రెస్ కోడ్, జీవో నెం.58 రద్దు, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వేతనాల చెల్లింపుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈ హామీలను వెంటనే అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, నాగమణి, శ్రీదేవి, వెంకటమ్మ, వరలక్ష్మి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యమా.. నిద్రలోనా

.-రామవరం పంజాబ్‌గడ్డలో మూలనపడిన మినరల్ వాటర్ ప్లాంట్లు

కొత్తగూడెం, రామవరం:జూన్ 26 తెలంగాణ పత్రిక









సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంతమైన రామవరం దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతోందని రామవరం పరిరక్షణ కమిటీ ఆరోపించింది. కార్మిక సంఘాల వినతులు, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రస్తుతం నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారుతున్నాయని పేర్కొంది. రామవరం పంజాబ్‌గడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ పరిస్థితి దీనికి నిదర్శనంగా ఉందని కమిటీ తెలిపింది. పగిలిన రేకులు, తాళాలు లేని తలుపులతో ప్లాంట్ దర్శనమిస్తోందని, ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన సౌకర్యం నిర్లక్ష్యానికి గురవుతోందని విమర్శించింది. ముందుచూపు లేకుండా కొందరు అధికారులు, ప్రజాప్రతినిధుల మెప్పు కోసం పనులు చేపట్టడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని కమిటీ ఆరోపించింది. రామవరం ప్రాంతంలో మాజీ కార్మికులు సొంత ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారని, వారి ఇళ్ల విషయంలో చూపుతున్న శ్రద్ధలో కొంత భాగమైనా ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లపై చూపాలని కోరింది. ఇంటి పైకప్పు రేకులు పగిలినా, చిన్న మార్పులు చేసుకున్నా కఠినంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం, తన ఆధీనంలోని వాటర్ ప్లాంట్ దుస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని పేర్కొంది. ప్రాంతంలో ఉపాధి అవకాశాల కొరతతో కొంతమంది యువకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరోవైపు వేల రూపాయల విలువైన సామగ్రి రక్షణ లేకుండా వదిలేయడం సరైన విధానం కాదని కమిటీ అభిప్రాయపడింది. సింగరేణి నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, కిన్నెరసాని నీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలకు ఉపయోగపడే మినరల్ వాటర్ ప్లాంట్‌ను వెంటనే మరమ్మతులు చేసి అందుబాటులకు తేవాలని రామవరం ప్రజా దీప్తి కోరుచున్నది

## వన మహోత్సవానికి శ్రీకారం.. దమ్మపేట డివైడర్ పై మొక్కలు నాటిన ఎమ్మెల్యే జారే





-వనమహోత్సవం లో భాగంగా దమ్మపేట డివైడర్ పై మొక్కలు నాటారు
-మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం
-ఎమ్మెల్యే జారె,

తెలంగాణ పత్రిక/దమ్మపేట(జూన్ 26)

దమ్మపేట మండల కేంద్రంలో గల ప్రధాన రహదారి డివైడర్ పై తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా పర్యావరణ యజ్ఞాన్ని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మొక్కలు నాటి అధికారికంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి మరియు భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని క్రమం తప్పకుండా సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, దమ్మపేట ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, ఏ.ఎం.సి చైర్మన్ వాసం రాణి శ్రీను, సి.ఐ నాగరాజు, ఎస్.ఐ రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, కే.వి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, దిశ కమిటీ సభ్యులు సొంగా ఏసుమణి, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, చాట్ల శ్రీనివాసరావు, బద్దె వెంకటలీల రాంబాబు, పూనెం పోలమ్మ షేక్ గోరే, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, గ్రామస్తులు అత్తులూరి వెంకట రామారావు, దాసరోజు రామబ్రహ్మం, పగడాల కృష్ణారావు, వనమాల శ్రీనివాసరావు వసంత, శంకవర అయ్యప్ప, రొయ్యల కుమార్, కొయ్యల ప్రసాద్, చిలకా శ్రీను, ఉల్వల రాంబాబు, అన్నవరపు నాగేంద్రరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే అదినారాయణ

తెలంగాణ పత్రిక దమ్మపేట 26/06/2026 శుక్రవారం



అశ్వరావుపేట శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలలో భాగంగా "కళ్యాణ లక్ష్మి" పథకం కింద 32 మంది లబ్ధిదారులకు (32,03,712 రూ)చెక్కులను పంపిణీ చేసినా ఎమ్మెల్యే జారే అదినారాయణ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు, అమ్మాయిల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక ఒత్తిడిని తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు,ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వల్ల వేలాది కుటుంబాలు లాభపడుతున్నాయని అన్నారు, అలాగే, సమాజంలో అమ్మాయిల పట్ల గౌరవం పెరగడానికి, బాల్య వివాహాలు తగ్గడానికి కూడా ఈ పథకం దోహదపడుతోందని ఎమ్మెల్యే వివరించారు,ప్రతి అర్హులైన లబ్ధిదారుడు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు....

# గౌడ్ సమాజ అభ్యున్నతికి "గోపా" వేదికగా సేవలు

-డాక్టర్ బండి సాయన్న గౌడ్

కామారెడ్డి, జూన్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ("గోపా") ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం (26 జూన్ 2026) ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభకు రంగా వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ సమాజ అభ్యున్నతికి అధికారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అందరూ ఒకే వేదికపైకి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం, రాజకీయ భాగస్వామ్యం పెంపొందించడంలో "గోపా" కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గౌడ్ యువత, విద్యార్థులు, ఉద్యోగులను సంఘటితం చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి వీరయ్య గౌడ్, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కామారెడ్డి ఆర్‌టిఓ ప్రదీప్ గౌడ్, గట్టుపల్లి నరేష్ గౌడ్, ఉప్పునూతల రమేష్ గౌడ్, నిజామాబాద్ గోపాజిల్లా అధ్యక్షులు మెద్దుల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 5 వేల సభ్యత్వాలను నమోదు చేయడం తమ లక్ష్యమని ప్రకటించారు. సభ్యులందరి సమక్షంలో ఈ క్రింది నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గారంగా వెంకటేశ్వర్ గౌడ్ ప్రధాన సలహాదారు: ఉప్పునూతల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి: లింగాల రాజబాబు గౌడ్, కోశాధికారి: నడిల్లా యాదగౌడ్, పాధ్యక్షులు: అంకన్నగారి నాగరాజ్ గౌడ్, అనుగూనూరి కృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ: బాబా గౌడ్, జాయింట్ సెక్రటరీలు: డాక్టర్ పల్సా హరీష్ గౌడ్, సుదీమ్ కృష్ణ గౌడ్, తిమ్మక్‌పల్లి శివ గౌడ్, సెక్రటరీలు: చింతకింది స్వామి గౌడ్, పాతింటి నరేందర్ గౌడ్, బట్టుపల్లి రేణుక గౌడ్, అరుణ గౌడ్, సలహాదారులు: బొర్ర రాజు గౌడ్, కొడిపాక నరేందర్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహక సభ్యులు: మద్రిపల్లి స్వామి గౌడ్, దేవోళ్ల ఎల్లా గౌడ్, ఈ సందర్భంగా సభలో పాల్గొన్న అతిథులు, నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, గౌడ్ సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేసి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

# శ్రీ రేణుకా ఎల్లమ్మ వార్షికోత్సవాలకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్‌కు ఆహ్వానం





-ఆహ్వాన పత్రిక అందజేసిన వెల్దుర్తి గౌడ సంఘం నాయకులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 26 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ 11వ వార్షిక మహోత్సవాలకు తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్‌ను గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి, కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే వార్షికోత్సవాల్లో అమ్మవారి కల్యాణం, బోనాల ఊరేగింపు, గౌరమ్మ కార్యక్రమం, వివిధ ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జగ్గశంకర్ గౌడ్, నాలాచెరువు కిష్టా గౌడ్, కోదండ కృష్ణ గౌడ్, అంగడిపేట సుధాకర్ గౌడ్, నాలాచెరువు నరసింహ గౌడ్, అంగడిపేట బిక్షపతి గౌడ్ శాకారం శ్రీనివాస్ గౌడ్, హనుమాద్రి బాలా గౌడ్, హనుమాద్రి లింగం గౌడ్, చింతకుంట సత్యనారాయణ గౌడ్, బబ్బురి సత్యనారాయణ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

-కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏకే మల్లికార్జున్

కామారెడ్డి ,జూన్ 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ నేటి నుండి ప్రారంభమైంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనది. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, ఓటరు జాబితా పారదర్శకంగా , ఖచ్చితంగా ఉండడం మనందరి బాధ్యత. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తూ క్రింది అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటు హక్కును పొందేలా చూడాలి. గ్రామాలు, వార్డులు, కాలనీలలో అర్హులైన యువ ఓటర్లను గుర్తించి వారి పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేయించాలి. ఓటరు కార్డుల్లో పేరు, వయస్సు, చిరునామా, లింగం లేదా ఇతర వివరాలలో ఉన్న పొరపాట్లను గుర్తించి వెంటనే సరిచేసేలా చర్యలు తీసుకోవాలి. మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉన్నవారు లేదా నకిలీ ఓట్లను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఏలు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిశితంగా గమనించాలి. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం ఓటరు జాబితా సక్రమంగా ఉండడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కీలకం. అందువల్ల ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని పార్టీ బాధ్యతగా కాకుండా ప్రజాస్వామ్య బాధ్యతగా భావించి పనిచేయాలి. కామారెడ్డి జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కాంగ్రెస్ శ్రేణులు చురుకుగా వ్యవహరించి, ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని కోరుతున్నాను.

# శెట్టిపాలెం గ్రామంలో చంద్రయ్య దినకర్మ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 16:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన పగడాల కోటమ్మ భర్త, స్వర్గీయ పగడాల చంద్రయ్య దినకర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో వారు మనోధైర్యంతో ఉండాలని ఓదార్పునిచ్చారు. స్వర్గీయ చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ పెద్దపంగా సైదులు, గోపాలరావు, వెంకట్ రెడ్డి, వార్డు మెంబర్ నాగరాజు, నందిపాటి గిరి, శ్రీను, బంటు రాము, రేగురి రాము, ప్రకాష్ నాయక్, వీర నాయక్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భువనగిరి 'సమరభేరి' సభకు ఆహ్వానాలు



ఇల్లంతకుంట జూన్ 26 తెలంగాణ పత్రిక

వచ్చే నెల 5న భువనగిరిలో జరిగే తెలంగాణ రాజ్యాధికార పార్టీ భారీ బహిరంగ సభ 'సమరభేరి'ని విజయవంతం చేయాలని పార్టీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు మొగిలి బాబు ఆధ్వర్యంలో విస్తృతంగా ఆహ్వానాలు అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కురుమ సంఘం అధ్యక్షుడు బైరి బాలయ్య, సంఘ సభ్యులను కలిసి సభకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు, క్లబ్ సభ్యులకు కూడా సభ ఆహ్వాన పత్రికను అందజేసి సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళల రమేష్, పర్స ఐలయ్య, మ్యాకల శంకర్, బైరి శంకర్, దయ్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్



ఓదెల జూన్ 26 తెలంగాణ పత్రిక



జీలకుంట గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని. ప్రభుత్వ విప్ పేర్కొన్నారు ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో శుక్రవారం 15.28 లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన మహిళా సమైక్య భవనం ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మహిళల ఆర్థిక స్వలంబనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ఆనాడు మహిళా సంఘాల భవన నిర్మాణానికి .2.5 గుంటల స్థలాన్ని దానం చేసిన దిగవంత దాత మల్లారెడ్డి త్యాగానికి నిదర్శనమని ఈరోజు మహిళా సంఘం భవనం నిర్మాణం ఒక ఆదర్శమని అన్నారు ఆయన భౌతికంగా మనం మధ్య లేకపోయినా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా మహిళా భవనానికి భూదాత మల్లారెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించినట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాసరెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్. నాయకులు ఆకుల మహేందర్. బైరి రవి గౌడ్ కట్కూరు సమ్మిరెడ్డి రాగిడి రవీందర్ రెడ్డి మరియు ఏపీఎం సంపత్ కుమార్ మహిళా సంఘం సభ్యులు గ్రామ పాలకవర్గ సభ్యులు . పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలపై

## కందిరీగల దాడి.. పలువురికి గాయాలు

-ఎల్కపల్లి గ్రామంలో పనులు చేస్తుండగా ఘటన.. క్షతగాత్రులకు ఆసుపత్రిలో చికిత్స



వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 26 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీలపై అకస్మాత్తుగా కందిరీగలు దాడి చేశాయి. ఈ ఘటనలో ఎంచర్ల పద్మ, సాతెలి యాదమ్మ, మన్నె వసంత, గుర్రాల యాదమ్మ, కానికె నాగమ్మతోపాటు మరికొందరికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కందిరీగల దాడితో ఉపాధి హామీ కూలీలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అధికారులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# డ్రగ్స్ సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

-ఎస్ఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 26.

"మన ఊరు - మన బాధ్యత - మన భద్రత" కార్యక్రమంలో భాగంగా కొడిచెర్ల గ్రామంలో శుక్రవారం సమగ్ర ప్రజల అవగాహన సదస్సును నిర్వహించారు. సమాజానికి ప్రధాన సవాళ్లుగా మారిన డ్రగ్స్ దుర్వినియోగం, పెరుగుతున్న సైబర్ మోసాలు రహదారి ప్రమాదాల పై గ్రామీణ ప్రజలకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక యువత, గ్రామ పెద్దలు, మహిళలతో కలిపి సుమారు 80 నుండి 100 మంది గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ జి. శ్రీనివాస్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... మాదకద్రవ్యాల (డ్రగ్స్) వ్యసనానికి పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఎలా నాశనమవుతాయో, కెరీర్ మరియు సామాజిక భద్రత ఎలా దెబ్బతింటుందో వివరించారు. అనంతరం రహదారి భద్రతా నియమాల పై మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలు రక్షించుకోవడానికి ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. చివరగా, డిజిటల్ మోసాల (సైబర్ క్రైమ్స్) గురించిన అవగాహన కల్పిస్తూ... నకిలీ లింకులను ఎలా గుర్తించాలో, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎలా సురక్షితంగా ఉంచుకోవాలో వివరించారు. సైబర్ ఆర్థిక నేరాలకు గురైతే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌కు ఫిర్యాదు చేయాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ఐ. బన్సీలాల్ కానిస్టేబుల్ స్థానిక నాయకులు ఈర్వంతరావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 26

చిన్నశంకరంపేట మండలం లో శనివారం అనగా ఈరోజు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏ డి ఇ మోహన్ బాబు విద్యుత్ ఏ ఈ దినకర్ తెలిపారు.132 ఖఎ మెదక్ సబ్ స్టేషన్ పరిధిలో 33 ఎజ నిర్వహణ కార్యక్రమం చేపట్టారు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు, గవ్వల పల్లి, మదూర్, శాలిపేట, మాందాపూర్, సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం జరుగుతోందన్నారు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనితెలిపారు. ప్రజలు సహకరించా.

# రోళ్ళ వాగు ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్.



బీర్పూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 26

బీర్‌పూర్ మండలంలోని రోల్ల వాగును సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు.వర్షాకాలంలో నీటి ప్రవాహం, వాగు సామర్థ్యం, ప్రజల సమస్యలపై మంత్రి ఆరా తీశారు. బలహీన గట్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని, వరద నీరు గ్రామాల్లోకి రాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాగులో మట్టి, చెత్త, పొదలు తొలగించాలని సూచించారు.రోల్ల వాగు పరిసర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అత్యవసర పరిస్థితులకు కార్యాచరణ సిద్ధంగా ఉంచాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వై టి పి ఎస్ లోని సిహెచ్ పి & ఏ హెచ్ పి భాగాలను ప్రైవేటీకరణ ను ప్రభుత్వం విరమించుకోవాలి

-స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు వి జ్ఞప్తి.

-వైటీపీఎస్ ఉద్యోగ జేఏసీకి సంపూర్ణ మద్దతు సిపిఐ పార్టీ...



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 26:(తెలంగాణ పత్రిక):-

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని యాష్ ప్లాంటు కోల్ ప్లాంటు ప్రైవేటీకరణ టెండర్లను ఉపసంహరించుకుని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్ల మండల వీర్లపాలెం వైటిపిఎస్ మెయిన్ గేటు వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్థానికులకు ఉద్యోగ కల్పన ఏర్పాటు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్లాంట్ లోని స్టేజి 1,2 యూనిట్లకు సంబంధించి ఆపరేషన్, మెయింటెనెన్స్, మెకానికల్, ఎలక్ట్రిక్ పనులను ఉద్యోగుల కొరతను సాకుగా చూపిస్తూ రానున్న మూడు సంవత్సరాల కాలానికి గాను ప్రైవేట్ కాంట్రాక్టర్లు అప్పగించేందుకు టెండర్లను ఆహ్వానించడం సమంజసం కాదన్నారు. ఈనెల 12 నుంచి 29 వరకు టెండర్ల గడువు ప్రకటన చేశారని విద్యుత్ సమస్యతో సతమత మవుతున్న తెలంగాణకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో సుమారు 35వేల కోట్ల భారీ వ్యయంతో యాదాద్రి పవర్ ప్లాంట్ ను ప్రారంభించారని తెలిపారు. నాలుగు యూనిట్లు సి ఓ డి చేయగా ప్రస్తుతం ఐదో యుటు పనులు శరవేయంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన పనులను పూర్తిచేసి మొత్తం 4యూనిట్లను ప్రారంభించగా ఒక్కొక్క యూనిట్ నుంచి ఎనిమిది వందల మెగావాట్ల చొప్పున నాలుగు యూనిట్ల ద్వారా 3200మెగావాట్ల విద్యుత్ అందించే సామర్థ్యాన్ని సాధించిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్లాంటును ప్రైవేటుపరం చేయడంపై వల్ల స్థానిక నిరుద్యోగ యువత ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ప్రైవేటీకరణను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. చుట్టూ ఉన్న గ్రామాల ఇల్లు భూ నిర్వాసిత ప్లాంట్ ప్రభావిత గ్రామాల యువకులు నిర్వాసితులు ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం స్పందించలేదన్నారు. ప్లాంట్ నిర్వహణకు 4,000మంది సిబ్బంది అవసరం ఉండగా 1262 మంది మాత్రమే పంపిస్తున్నారని అన్నారు. దీంతో ఉత్పత్తి తీవ్ర ఆటంకం కలుగుతుంద ని విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై రెండేళ్లు గడుస్తున్న అవసరమైన ఉద్యోగాలు నియమించడంలో తాచారం చేస్తున్నారని భూనిర్వాసితులకు సుమారు 500 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. స్థానికంగా 2000 మందికి ఉపాధి కల్పిస్తామన్న మాటలు ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోగా ప్లాంట్ ను ప్రైవేటికరించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని లేదంటే ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, గజ్జల లక్ష్మి నరసింహ రెడ్డి, పెదపాక వెంకటేష్, పవన్, గాంధీ, కాశయ్య రమేష్ సత్యానందం సూర్యం, మహేష్ బాబు, రాము, రవి నాయక్, కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ నేటి యువతకు ఆదర్శం

-అడ్వకేట్ జగన్ మోహన్

-బిఎస్పీ ( బి ఎస్ పి )నిర్మల్ జిల్లా అధ్యక్షులులి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 26 (తెలంగాణ పత్రిక)

చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు నిర్మల్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు,చత్రపతి సాహు మహారాజ్ చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా జన్మదిన ఘన నివాళులు అర్పించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్మల్ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ మాట్లాడుతూ. కొల్హాపూర్ సంస్థానంలో బహుజనులకు రిజర్వేషన్స్ ఇచ్చి సంస్థానాన్ని సామాజిక సంస్థానంగా మార్చి ఆదర్శంగా నిలిచారని. గౌతమ బుద్ధుడు, కబీర్ దాస్, మహాత్మ జ్యోతిబాపూలే, ఆశయాలను ఆలోచనలను ఆచరణాత్మకంగా చూపిన చత్రపతి సాహుజీ మహారాజ్ అని కొని ఆడారు, కొల్లాపూర్ సంస్థానంలో 50 శాతం రిజర్వేషన్లు అమలుపరిచి, శాసనము చేసి మొట్టమొదటిసారిగా బహు జనులకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహనీయుడు చత్రపతి సాహుజీ మహారాజ్ అని అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విద్యకు, సహకారం అందించడమే కాక ముక్ నాయక్ పత్రికకు అండగా నిలిచారనీ, 1920 సంవత్సరములోనే దక్కన్ అస్పృశ్య సమాజ సమ్మేళన సభలో భవిష్యత్తు అంతా కూడా అంబేద్కర్ ఆశయాలతోనే ముందుకు సాగుతుందని ముందే తెలిపారని,కోల్లాపూర్ సంస్థానంలో ఉద్యోగాలు ఇస్తూ భూములకు పట్టాలిచ్చారన్నారు, అంటరానితనం నిర్మూలనకు పాటుపడిన మానవతావాది అని,వితంతు వివాహ చట్టం తెచ్చి,కుల నిర్మూలన కోరకై కులాంతర వివాహాలు ప్రోత్సహించారని కొనియాడారు.నేటి యువత చత్రపతి సాహుజీమహారాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో - అడ్వకేట్ జగన్ మోహన్ జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి చింతకుంట రాజేశ్వర్,ఉపాధ్యక్షులు లక్ష్మీ యాదవ్,జిల్లా కార్యదర్శి చెరుకు రాజ్యం,కోశాధికారి పడిగెల రాజేష్,జిల్లా సభ్యులు కాటం ప్రభాకర్, ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జోసఫ్ గంగా రాం, ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ పవార్ లక్షణ్,ఖానాపూర్ అధ్యక్షులు అంకంపేట గంగాధర్, నిర్మల్ నియోజకవర్గం అధ్యక్షులు క్యాతం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రతిష్ట వేడుకలో రెండో రోజు ప్రత్యేక పూజలు


మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 26:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్ కాలనీ సబ్ జైల్ రోడ్లో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రతిష్ట వేడుకలు రెండో రోజున శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9గంటలకు మహాసనపనం అనంతరం చండీ హోమం ఘనంగా నిర్వహించారు. శ్రీశైల విద్యాపీఠ ఆచార్యులు నాగరాజు శర్మ ఆలయ అర్చకుడు స్వయంపాకుల భద్రయ్య శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టా విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి జలాలతో విగ్రహాలకు అభిషేకాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నూకల వేణుగోపాల్ రెడ్డి, కోడి వెంకట యాదవ్, కర్నాటి శ్రీనివాసరావు, డెక్కన్ వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సైదా నాయక్, గుత్తా దామోదర్ రెడ్డి, అశోక్, పూలమ్మ, గీత, వేక్కం పద్మ,, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరా





-భావోద్యానికి లోనైన వైనం

ఓదెల జూన్. 26 తెలంగాణ పత్రిక

నన్ను ఆదరించి కడుపులో పెట్టుకొని సర్పంచ్ గా గెలిపించిన గ్రామానికి గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని భావోద్యానికి లోనైనా జీలకుంట గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా శుక్రవారం జీలకుంట గ్రామం లో మహిళ సమైక్య భవనం ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మరియు వార్డు సభ్యులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేను ఈ గ్రామంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్ గా గెలిచిన నాటినుండి నేటి వరకు నాకు ఎదురైన సంఘటనలు అనేకం ! నేను గ్రామానికి ఎంతో సేవ చేయడానికి నాకు ఎన్నో సమస్యలు ఎదురవడంతో చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడ్డది అందుకు నేను ఎంతో బాధపడ్డాను కానీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామాలు అభివృద్ధి అయితది అని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఎంతో ముందు చూపుతో అనేక గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఉంటే దానికి నేను ఆకర్షితురాలున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాలను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని ఒక తపనతో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ. తప్పకుండా గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధికి తోడ్పడేందుకు నా వంతు కృషి చేస్తానని తప్పకుండా అందరూ సహకరించి కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్ నాయకులు బొంగోని శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ దొండపాటి శ్రీనివాసరెడ్డి నాయకులు ఆకుల మహేందర్ కట్కూరి సమ్మిరెడ్డి బైరి రవి గౌడ్ గుండేటి ఐలయ్యతో పాటు వివిధ గ్రామాల. నాయకులు ఉపసర్పంచ్లు మాజీ సర్పంచులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వైభవంగా కొనసాగుతున్న గ్రామదేవతల బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాలు







**మంగపేట, జూన్ 26 (తెలంగాణ పత్రిక):**

మంగపేట మండలం, చెరుపల్లి కొత్తపేట గ్రామం ప్రస్తుతం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోతోంది. గ్రామంలో కొలువై ఉన్న శ్రీ నాల్లిశిల-బొడ్రాయి, భూలక్ష్మి, మాలక్ష్మి సమేత ముత్యాలమ్మ, మైసమ్మ , గంగానమ్మ నాగులమ్మ, ఎర్రమ్మ , ఇట్రమ్మ వేల్పులమ్మ, సాలుదేవార, పోతరాజు మరియు శ్రీ అభయాంజనేయ స్వామి వార్షిక కోలుపు మహోత్సవాలు రెండవ రోజు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. దేవతా విగ్రహాల ప్రతిష్టాపన జరిగి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తి కావడంతో, ఈ ప్రథమ వార్షికోత్సవాలను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను అత్యంత భక్తిపూర్వకంగా, శాస్త్రోక్తంగా నిర్వహించడంలో ప్రధాన అర్చకులు గాదె నరేష్ ఆచార్యులు మరియు ఆయన బృందం ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు.

**బొడ్రాయి విశిష్టత**

గ్రామీణ సంస్కృతిలో 'బొడ్రాయి' ప్రతిష్టకు అత్యంత విశిష్టమైన స్థానం ఉంది. గ్రామం నడిబొడ్డున ప్రతిష్టించే బొడ్రాయిని గ్రామ రక్షణ కవచంగా భావిస్తారు. ఇది కేవలం ఒక శిల మాత్రమే కాదు, గ్రామ క్షేత్రపాలకుడిగా గ్రామాన్ని సమస్త అరిష్టాల నుండి కాపాడే దైవశక్తికి నిదర్శనం. ప్రతి ఏటా నిర్వహించే ఈ కోలుపుల ద్వారా గ్రామంలోని దుష్టశక్తులు తొలగిపోతాయని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని, వ్యాధుల బారి నుండి ప్రజలకు రక్షణ లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కులమతాలకు అతీతంగా గ్రామస్థులందరూ ఏకమై ఈ ఉత్సవాలను జరుపుకోవడం సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పతాక స్థాయికి చేరింది. ప్రధాన అర్చకులు గాదె నరేష్ ఆచార్యులు మరియు ఆయన బృందం నేతృత్వంలో ఉదయం 8 గంటల నుండి దేవతలకు పంచామృతాభిషేకాలు అత్యంత భక్తిపూర్వకంగా జరిగాయి. అనంతరం గ్రామస్థులు తమ ఇళ్ల నుండి బిందెలతో పవిత్ర జలాలను తీసుకువచ్చి దేవతలకు సమర్పించారు. సాయంత్రం 7 గంటలకు గ్రామదేవతా పూజా కార్యక్రమాలతో పాటు చికా-కుండవార్ధన, అగ్ని ప్రతిష్టాపన మరియు పూర్ణాహుతి కార్యక్రమాలను ఆచార్యుల పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. రాత్రి 8 గంటల నుండి గుమ్మడికాయ పూజలు, అర్ధరాత్రి 12 గంటలకు బలిపూజలు జరిపి, మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు గ్రామ బిడ్డలు కట్టి, కోలుపు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

**గ్రామంలో సందడి -- భక్తి పారవశ్యంలో భక్తజనంలి**

ప్రస్తుతం చెరుపల్లి కొత్తపేట గ్రామం పండగ వాతావరణంతో అలరారుతోంది. గ్రామస్తులు తమ ఇళ్లను, ఆలయ ప్రాంగణాలను మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. ఆలయ ఆవరణ అంతా భక్తుల నామస్మరణతో మారుమోగుతోంది. కులమతాలకు అతీతంగా గ్రామస్తులందరూ ఈ వేడుకను తమ ఇంటి పండుగగా భావించి, పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని ఆలయ నిర్వహణలో పాలుపంచుకోవడం విశేషం. నిరంతరం కొనసాగుతున్న దేవతా నామస్మరణలు, కమనీయమైన అలంకరణలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. జూన్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకలలో చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు తరలివస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని, భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# పలు వివాహా వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

**మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 26(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు వివాహా వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలకు మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో వధూవరులకు అక్షింతలు వేసి, వారి దాంపత్య జీవితం ఆనందమయం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండి ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుకు ఘన స్వాగతం పలికరు, తమ కుటుంబ శుభకార్యానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, ప్రజల కుటుంబాల్లో జరిగే శుభకార్యాలు, కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. ప్రజలతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, కొత్త మరేడ్డి, కుర్ర శ్రీను నాయక్, డీపీన్ ధనావత్ ప్రకాష్ నాయక్, ముత్యాలు, రామావత్ మధు నాయక్, కుర్ర భీమ నాయక్, కుర్ర పకిర నాయక్, సైదా నాయక్, స్వామీ నాయక్, కొనకంచి సత్యనారాయణ, దస్రు నాయక్, వీర నాయక్, లీడర్ నాగార్జున, అఖిల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్






**-యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి -- తమ భవిష్యత్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలి**

**-రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 26, తెలంగాణ పత్రిక**

డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్య ముఖ్య అతిథులుగా హాజరై భారీ ర్యాలీని ప్రారంభించారు.అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, అధికారులు, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా "సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్", "పిల్లల భద్రత.. డ్రగ్స్‌కు అడ్డుకట్ట" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించే ప్రదర్శనలు నిర్వహించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. యువత, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "మత్తు పదార్థాల బాటను వీడి.. మైదానం బాట పట్టాలి" అని ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపును యువత పాటించాలని కోరారు. చదువుతో పాటు క్రీడలు, నైపుణ్య అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుని తమకు నచ్చిన రంగాల్లో రాణించాలని సూచించారు.డ్రగ్స్‌కు బానిసైన వారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. డ్రగ్స్‌ను సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, గ్రామాలు, మున్సిపాలిటీలు డ్రగ్స్ రహితంగా మారేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూమ్ నంబర్ 8712671111, అత్యవసర సేవల కోసం 112 నంబర్లను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో 1000 కొబ్బరి మొక్కలు నాటకం



**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 26:**

ఈరోజు గాంధీనగర్ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి లక్ష్యంగా థాంసన్ రూటర్ మరియు మ్యాజిక్ కార్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 1000 కొబ్బరి మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా థాంసన్ రూటర్ సంస్థ ప్రతినిధులు గ్రామానికి విచ్చేసి 1000 కొబ్బరి మొక్కలను అందజేయడంతో పాటు స్వయంగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణపై తమ నిబద్ధతను చాటుకున్నారు. అనంతరం గ్రామంలో సంప్రదాయంగా తయారుచేసే కుట్లు, వల్లికలు, కుండలు తయారీ విధానాన్ని సంస్థ ప్రతినిధులు ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామీణ కళాకారుల నైపుణ్యాన్ని చూసి వారు ఎంతో అభినందించి, గ్రామంలోని సంప్రదాయ వృత్తులను ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి తోడ్పడుతూ పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తున్న థాంసన్ రూటర్ మరియు మ్యాజిక్ కార్ సంస్థలకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షించి పచ్చని గ్రామ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

# కుమారుడి జన్మదినం సందర్భంగా రక్తదానాశీ

**-నిస్వార్థంగా రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి**




**కామారెడ్డి, జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో సదాశివ నగర్ మండలం ధర్మారావు పేట గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సామల సంతోష్ రెడ్డి కుమారుడు మహన్ష్ రెడ్డి మూడవ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయడమే కాకుండా,యువతలో రక్తదానం పట్ల అవగాహనను కల్పిస్తూ తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఇటీవలే రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సామల సంతోష్ రెడ్డి ఆదర్శంగా నిలవడం జరిగిందని,కామారెడ్డి రక్తదాతల సమూహ పిలుపుమేరకు వారి కుమారుడు మహాన్ష్ రెడ్డి మూడవ జన్మదినం సందర్భంగా 48 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేశారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పాల్గొన్న తాసిల్దార్ ఎజాజ్ హైమదద్

**జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



దిలవర్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో ఈ సి ఐ ప్రక్రియను తహసిల్దార్ ఎజాజ్ హైమద్ కలిసి,కమిటి ప్రారంభించారు ప్రతి ఓటరు తన ఓటు ప్రాధాన్యతను తెలుసుకోవాలని తమ ఓటును కోల్పోతే రేషన్ కార్డ్,ఫెన్షన్ మరియు ఇతర సంక్షేమ పథకాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉంటుందని ప్రతి ఓటరును చైతన్య పరిచారు. ప్రతి బీఎల్ఓ, ప్రతి ఇంటికి 3 సార్లు వస్తారు కావున ప్రతి ఓటరు కచ్చితమైన వివరాలు బీఎల్ఓ కి ఇస్తూ వారికి సహకరించాలని సూచించారు నాయకులు ఎన్నికల్లో గెలవాలంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు అనేది చాలా ముఖ్యం కావున నాయకులందరూ కూడా ఈ గురుతర బాధ్యత ను భారంగా కాకుండా బాధ్యత గా తీసుకుని ప్రతి ఓటరును చైతన్య పరిచి ఈ ప్రక్రియ గురించి సమగ్రంగా వివరించాలని తెలియచేస్తూ, ముఖ్యంగా కాల్వ గ్రామంలోని ప్రతి యువతి,యువకుడు, ఓటర్లను చైతన్యం చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బ్యాగరి రోజా బి ఎల్ ఓ లు విజయలక్ష్మి సరిత తదితరులు పాల్గొన్నారు

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్ అలీ



కామారెడ్డి ,జూన్ 26, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని దేవి విహార్లో మాచారెడ్డి మండలం సోమారంపేట్ గ్రామానికి చెందిన బాలరాజు గౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ కి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ ఇంటిలో ఎల్లప్పుడూ సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, మాజీ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్, పాల్వంచ మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,స్థానికులు పాల్గొన్నారు.

## బర్త్ డే పార్టీకి వెళ్లిన యువకుడు లండన్ లో మృతి

కామారెడ్డి, జూన్25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



స్నేహితుడి వద్దకు బర్త్ డే పార్టీకి వెళ్లిన ఓ యువకుడు అతని గదిలోనే తెల్లారేసరికి విగతజీవిగా మారాడు. ఈ ఘటన లండన్లో రెండు రోజుల క్రితం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లారాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన శ్రీనాథ్ రెడ్డి(25) ఉన్నత చదువుల కోసం 14 నెలల క్రితం లండన్ వెళ్లాడు. ప్రస్తుతం లీసెస్టర్ పట్టణంలోని యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్న శ్రీనాథ్ రెడ్డి, మంగళవారం రాత్రి స్నేహితుడి బర్త్డే పార్టీకి వెళ్లాడు. అనంతరం అదే అతడి రూమ్లో నిద్రించాడు. ఉదయం స్నేహితుడు వచ్చి చూసేసరికి శ్రీనాథ్ రెడ్డి విగతజీవిగా కనిపించాడు. వెంటనే స్నేహితులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. తలమడ్ల గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి-మంజుల దంపతులు తమ కుమారుడు ఉన్నత చదువులు పూర్తిచేసుకుని మంచి ఉద్యోగం సాధిస్తాడని ఆశించారు. అయితే ఆ తల్లిదండ్రులకు అతని మరణం తీరని దుఃఖాన్ని మిగిల్చింది. శ్రీనాథ్ రెడ్డి మృతితో తలమడ్ల గ్రామంలో, కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## విద్యాలయయల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట ప్రభుత్వ విప్



ఓదెల జూన్ 26 తెలంగాణ పత్రిక

విద్యాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో 20 లక్షల రూపాయల నిధులతో నూతన నిర్మించిన అదనపు డార్మిటరీ మరియు టాయిలెట్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సంక్షేమ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులు గొప్ప స్థాయిలో నిలవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ పాలకవర్గం. కస్తూర్బా ఎస్ ఓ జ్యోతి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్.. ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య . ఆకుల మహేందర్. బైరి రవి గౌడ్. విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మెట, సిద్ధన్నపేటలో మొహర్రం వేడుకలు

నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట, సిద్దన్నపేట గ్రామాలలో మొహర్రం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రార్థించారు. అనంతరం పీర్ల ఊరేగింపు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గ్రామాల ప్రజలు మొహర్రం వేడుకలను తిలకించారు. ఈ వేడుకల్లో వివిధ వర్గాల ప్రజలు పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఈ వేడుకలు జరిగాయి.

# తెలంగాణ ఉద్యమకారుల త్యాగానికి చట్టబద్ధ గుర్తింపు దక్కాలి

కామారెడ్డి , జూన్ 26 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ తొలి - మలి దశ ఉద్యమం (1969 - 2014) ప్రపంచ చరిత్రలోనే ఒక అరుదైన, సుదీర్ఘమైన ప్రజాస్వామ్య పోరాటం. కోట్లాది మంది ఆకాంక్షలు, వేలాది మంది బలిదానాలు, లక్షలాది మంది త్యాగాల పునాదుల మీద 'తెలంగాణ రాష్ట్రం' ఆవిర్భవించింది. నాడు జైలు గోడల మధ్య నలిగిన వారు, లాఠీ దెబ్బలకు గురైన వారు, కోర్టుల చుట్టూ తిరిగిన వారు, విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు తమ సర్వస్వాన్ని పణంగా పెట్టి పోరాడారు. అయితే, స్వరాష్ట్రం సిద్ధించి ఇన్నేళ్లవుతున్నా.. క్షేత్రస్థాయిలో నిజమైన ఉద్యమకారులను గుర్తించడం, వారికి దక్కాల్సిన గౌరవాన్ని అందించడం అనే ప్రక్రియ ఇంకా ఒక కొలిక్కి రాలేదు. సంక్లిష్టమైన నిబంధనలు, అధికార యంత్రాంగం చుట్టూ తిరగాల్సిన దుస్థితి వల్ల అసలైన పోరాట యోధులు విస్మరణకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విప్లవాత్మక హామీల నేపథ్యంలో, ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను మరింత సరళంగా, పారదర్శకంగా మరియు గౌరవప్రదంగా మార్చేందుకు ప్రభుత్వం తక్షణమే కొన్ని నిబంధనలను, ప్రతిపాదనలను అమలు చేయాల్సిన అవసరం ఉంది.

**మేనిఫెస్టో హామీలు పాలనాపరమైన నిబద్ధతకు గీటురాయి.**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఉద్యమకారుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకమైన అంశాలను చేర్చింది. అందులో ముఖ్యంగా అమరవీరుల కుటుంబాలకు భరోసా. మొదటి , మలిదశ ఉద్యమ అమరవీరుల కుటుంబాలను అధికారికంగా గుర్తించి, ఆయా కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే వారి తల్లి/తండ్రి/భార్యకు నెలకు రూ. 25,000 గౌరవ పెన్షన్ అందిస్తామని ప్రకటించింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన అన్ని కేసులను బేషరతుగా ఉపసంహరించుకుని, వారికి అధికారిక 'తెలంగాణ ఉద్యమకారుడి గుర్తింపు కార్డు' జారీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 చదరపు గజాల ఇండ్ల స్థలాన్ని కేటాయిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది.

**డిజిటల్ పారదర్శకత: 'తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పోర్టల్' ఆవశ్యకత**

ఈ మహత్తరమైన హామీలు నిజమైన అర్హులకు త్వరితగతిన చేరాలంటే, గుర్తింపు నిబంధనలను ప్రభుత్వం సులభతరం చేయాల్సి ఉంది. అందుకోసం సంక్లిష్టమైన దరఖాస్తు విధానానికి స్వస్తి పలికాలి. పారదర్శకత కోసం ప్రభుత్వం ఒక కేంద్రీకృత ఆన్‌లైన్ పోర్టల్ (తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పోర్టల్) ను ఏర్పాటు చేయాలి. కేసులు ఉపసంహరణకు 250 గజాల స్థలాల కేటాయింపునకు కావలసిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించాలి. దరఖాస్తు ఏ దశలో ఉందో (జిల్లా కమిటీ పరిశీలన లేదా తుది ఆమోదం) దరఖాస్తుదారునికి ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందేలా ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించాలి.

**సాక్ష్యాల సరళీకరణ: పోలీస్ రికార్డుల పరిధి దాటాలి..!**

కేసుల రికార్డులతో పాటు ఆధారాల సరళీకరణ చేయాలి. కేవలం పోలీస్ రికార్డులు, ఎఫ్ఐఆర్ (ఎఫ్ఐఆర్) కాపీలు ఉన్నవారిని మాత్రమే ఉద్యమకారులుగా పరిగణించడం సరైనది కాదు. ఎందుకంటే నాటి ఉద్యమంలో తెరవెనుక ఉండి నడిపిన వారు, కళాకారులు, కవులు, పోస్టర్లు అంటించిన వారు, వంటా-వార్పులో పాల్గొన్న మహిళలపై కేసులు నమోదు కాలేదు. కాబట్టి గుర్తింపు నిబంధనలను కింది విధంగా విస్తరించాలి:

**సహ-ఉద్యమకారుల సాక్ష్యం..**

ఇప్పటికే గుర్తింపు పొందిన లేదా నాటి జేఏసీ (జేఏసీ) నాయకులు, ముగ్గురు ప్రముఖ ఉద్యమకారులు సదరు వ్యక్తి ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని ధృవీకరిస్తూ ఇచ్చే అఫిడవిట్‌ను ప్రామాణికంగా తీసుకోవాలి.

**సమకాలీన రికార్డులు**

నాటి పత్రికల వార్తా క్లిప్పింగులు, ఛాయాచిత్రాలు (ఫోటోస్ ), లేదా స్థానిక ప్రజా సంఘాల రికార్డులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

**క్షేత్రస్థాయి వడపోత: 'గ్రామసభలే' సుప్రీం కోర్టులు**

ప్రజా భాగస్వామ్యంతో 'గ్రామసభల' ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలి. నకిలీ ఉద్యమకారుల నిరోధానికి మరియు అర్హులకు న్యాయం చేయడానికి క్షేత్రస్థాయి పరిశీలన అత్యంత కీలకం. దరఖాస్తుల ప్రాథమిక పరిశీలన అనంతరం, సదరు గ్రామంలో లేదా మున్సిపల్ వార్డులో 'గ్రామసభ' నిర్వహించి, ప్రజల సమక్షంలో అర్హుల జాబితాను చదివి వినిపించాలి. గ్రామానికి తెలుసు---ఎవరు ఉద్యమంలో జైలుకు వెళ్లారో, ఎవరు పోరాడారో! దీనివల్ల రాజకీయ సిఫార్సులకు, అక్రమాలకు తావుండదు.

**ఆత్మగౌరవ ప్రతీకలు: రాయితీలు మాత్రమే కాదు.. అధికారిక ప్రోటోకాల్!**

ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా అధికారిక 'గౌరవ గుర్తింపు కార్డులు' కేవలం రాయితీల కోసమే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని పెంచేలా ఉండాలి. సగర్వ సన్మానంతో పాటు అధికారిక ప్రోటోకాల్ వర్తించాలి. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో (స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో) వీరికి ప్రత్యేక ఆసనాలు, గౌరవప్రదమైన ఆహ్వానాలు దక్కేలా ప్రోటోకాల్ నిబంధనలను రూపొందించాలి.

**సమగ్ర సామాజిక భద్రత: ఉచిత కార్పొరేట్ వైద్యం, నిర్ణయాత్మక పదవులు**

మేనిఫెస్టోలో పేర్కొన్న రూ. 25,000 పెన్షన్ మరియు ఇండ్ల స్థలాలతో పాటు వయసు పైబడిన ఉద్యమకారుల ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. సామాజిక భద్రత మరియు ఆరోగ్య హక్కు కల్పించాలి. గుర్తింపు పొందిన ప్రతి ఉద్యమకారునికి, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచిత వైద్యం అందేలా 'ప్రత్యేక హెల్త్ కార్డులు' జారీ చేయాలి. ప్రభుత్వ కమిటీలలో ప్రాధాన్యత కల్పించాలి. వివిధ కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు లేదా ప్రభుత్వ సలహా సంఘాల్లో నామినేటెడ్ పదవుల కేటాయింపులో ఉద్యమకారులకు నిర్దిష్ట ప్రాధాన్యత ఇవ్వాలి.

**ముగింపు: చారిత్రక బాధ్యత నెరవేరాల్సిన సమయం**

తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని యాచించడం లేదు.. తాము చేసిన త్యాగానికి కనీస గుర్తింపును, ఆత్మగౌరవాన్ని మాత్రమే ఆశిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ప్రకటించిన రూ. 25,000 పెన్షన్, ఇండ్ల స్థలాలు, కేసుల ఉపసంహరణ , ప్రభుత్వ ఉద్యోగాల హామీలు నిజమైన యోధులకు అందాలన్నా.. నకిలీలను ఏరివేయాలన్నా నిబంధనల సరళీకరణ అత్యంత అవసరం. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను స్వీకరించి, పారదర్శకమైన విధానం ద్వారా నిజమైన యోధులను గౌరవించుకుంటేనే.. అది నాడు అమరులైన వీరులకు మనం ఇచ్చే అసలైన నివాళి అవుతుంది. మేనిఫెస్టో హామీలను చట్టబద్ధమైన మార్గదర్శకాలుగా మార్చి, ఉద్యమకారుల ముఖాల్లో ఆనందాన్ని నింపాల్సిన చారిత్రక బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఎంతైనా ఉంది.

# జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయండి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపు

-దళిత, గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.6 లక్షల హామీ అమలు చేయాలి

-వి.బి.జి. రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి -- ఉపాధి హామీ పాత విధానాన్ని కొనసాగించాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 26, తెలంగాణ పత్రిక





ఈ నెల 1వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలోని దళితవాడలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సందర్శించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు, గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.6 లక్షలు ఇస్తామని ప్రకటించిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితవాడల్లో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే వి.బి.జి. రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ఉపాధి హామీ కూలీలకు రోజువారీ వేతనాన్ని రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ నెల 1వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామీణ ప్రాంత ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యుడు కుడుకల గిరిబాబు, దేశాయిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజం కోసం పోలీసుల బైక్ ర్యాలీ





పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

అంతర్జాతీయ గంజాయి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో గౌరవ డీఎస్పీ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో బైక్ ర్యాలీ నిర్వహించారు. తొర్రూరు పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం, మెయిన్ రోడ్, పాలకేంద్రం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యంత అవసరమన్నారు. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, ఉపయోగకరమైన సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు పారితోషికం అందజేస్తామని వెల్లడించారు. ఈ బైక్ ర్యాలీలో తొర్రూరు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని గంజాయి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# బ్యాంకు ఖాతాలు లేని వారికి సువర్ణ అవకాశం ఎస్‌బీఐలో జీరో బ్యాలెన్స్ ఖాతాలు ప్రారంభించుకోండి: వేముల మార్కండేయులు పిలుపు

-సామాన్యులు, పేదలు, రైతులు, నేతన్నలు బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 26, తెలంగాణ పత్రిక






బ్యాంకు ఖాతాలు లేని ప్రజలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) వారు జీరో బ్యాలెన్స్ ఖాతాలు ప్రారంభించే అవకాశం కల్పిస్తున్నారని సామాజిక సేవా కార్యకర్త, రైతుల నేతన్న మనోధైర్య కేంద్రం కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎస్‌బీఐ అందిస్తున్న ఈ అవకాశాన్ని పేద వర్గాలు, రైతులు, నేతన్నలు, అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ప్రస్తుతం కూడా చాలామందికి బ్యాంకు ఖాతాలు లేవని, ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండటం ద్వారా ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సేవలు సులభంగా పొందవచ్చని తెలిపారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.జీరో బ్యాలెన్స్ ఖాతా కావాలనుకునే వారు అవసరమైన పత్రాలతో డిజిటల్ బ్యాంకింగ్ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఖాతా ప్రారంభం కోసం రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం వేముల మార్కండేయులు, రైతుల నేతన్న మనోధైర్య కేంద్రం కోఆర్డినేటర్‌ను సంప్రదించాలని కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 9948394061 ఎస్‌బీఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వేముల మార్కండేయులు కోరారు.

# ఆలయ అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదు పాలకవర్గం

ఓదెల జూన్ 26 తెలంగాణ పత్రిక





ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆలయం చుట్టూ 24 ఫీట్ల సిసి రోడ్డు నిర్మాణానికి కొంతమంది కావాలనే అడ్డుపడుతున్నారని గతంలో ఉన్న సీసీ రోడ్డు ఇప్పుడు దాని 24 ఫీట్లు పెరగడంతో రోడ్డు మా భూమి లోనికి వస్తుందని కొంతమంది ఆలయానికి చెందిన విలువైన భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎవరు అడ్డుపడిన ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు శుక్రవారం జరిగిన రోడ్డు నిర్మాణ పనులలో అక్రమంగా తన పొలంలోకి వస్తుందని కొంతమంది వాదన చేయడంతో కొంతసేపు గందరగోళం ఏర్పడి పనులు నిలిచిపోయాయి వెంటనే. ఆలయ చైర్మన్ పాలకవర్గ సభ్యులు స్పందిస్తూ ప్రజా బంధువు ఆలయాల అభివృద్ధి దాత ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎంతో కృషితో ఆలయానికి అనేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా ఉంటే కొంతమందికి మింగుడు పడటం లేదని మండిపడ్డారు ఇన్ని సంవత్సరాలు ఇన్ని ప్రభుత్వాలు ఏలిన ఇప్పటివరకు ఒక్క పైసా కూడా ఆలయానికి ఖర్చు పెట్టలేని ప్రభుత్వాలు ఎన్నో పోయాయని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలయాన్ని అభివృద్ధి చేయడం కోసం ఎన్నో నిధులు తీసుకువస్తుంటే అది కొంతమందికి నచ్చడం లేదని అన్నారు ఇది మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇది అభివృద్ధి చేసే ప్రభుత్వం దేవాలయాల భూములు కాపాడే ప్రభుత్వం అని అన్నారు ఆలయానికి సంబంధించిన భూములు కొన్ని ఆక్రమణకు గురవుతున్నాయని ఆలయ భూములను ఆక్రమించుకుంటూ ఆలయ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు ఏది ఏమైనా పనులు జరగాల్సిందేనని పనులకు ఎవరు అడ్డం వచ్చిన ఊరుకునే ప్రసక్తే లేదని పనులను ముందుకు సాగించారు ఆలయం చుట్టూ ఉన్న భూములు కొంతమంది చేతుల్లోకి అక్రమంగా వెళ్లడం సహించలేని విషయం అని కొంతమంది వలన ఆలయం అభివృద్ధి చెందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే సంబంధిత కాంట్రాక్టు పనులను మొదలుపెట్టి సాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ చీకట్ల మొండయ్య పాలకవర్గ సభ్యులు. జిలక రమేష్ తీర్థాల రాజారామ్ కట్కూరు సమ్మిరెడ్డి వీర వేణి రవి ముదిరాజ్ కొండ శ్రీనివాస్ తాళ్ల పెల్లి శ్రీనివాస్ శ్రవణ్ కుమార్ గంట రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి నంగునూరులో

-శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్ఠ
-శ్రీ వినాయక స్వామి
-శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహ పరిరక్షణ

నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని సుమారు వేయి సంవత్సరాల కిందట రాష్ట్రకూటుల పాలనా కాలంలో నంగునూరులో పవిత్రమైన శివలింగం ప్రతిష్ఠించి, భవ్యమైన శివ పంచాయతన ఆలయం నిర్మించారు. శైవ సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించే ఈ ఆలయం అనేక శతాబ్దాలుగా భక్తుల పూజలు స్వీకరిస్తూ ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందుతోంది. అదే కాలంలో ఆలయానికి అనుబంధంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించారు. ఆంజనేయస్వామి భక్తులకు అభయాన్ని ప్రసాదిస్తూ గ్రామ రక్షక దేవతగా కొలువుదీరాడు. ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠించగా, శతాబ్దాల పాటు ఈ క్షేత్రం భక్తి వైభవాన్ని చాటింది. కాల గమనంలో ప్రకృతి ప్రభావం, శిథిలావస్థ కారణంగా ఆలయ నిర్మాణాలు దెబ్బ తిన్నాయి. ఈ నేపథ్యంలో భక్తుల ఆకాంక్షల మేరకు, శ్రీ మదనానంద స్వామి వారి దివ్య ఆదేశాలు, ఆశీస్సులతో పురాతన దేవాలయాల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. దాతలు, గ్రామస్థులు, భక్త జనుల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ విస్తరణతో పాటు దేవతామూర్తుల పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆలయ మహిమను మరింత పెంపొందించేందుకు 21 అడుగుల ఎత్తైన నూతన ధ్వజ స్తంభం ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**వెలుగులోకి నాలుగు వందల నాటి విగ్రహాలు**

నంగునూరులోని చౌడు చెరువు కట్ట సమీపంలో సుమారు నాలుగు వందల సంవత్సరాల నాటి శ్రీ వినాయక స్వామి విగ్రహం, శ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహం వెలుగులోకి వచ్చాయి. దీనిని విశేషమైన దైవ సంకేతంగా భావించిన గ్రామస్థులు పురాతన చరిత్రను స్మరింపజేస్తున్న ఈ విగ్రహాలను శాస్త్రోక్తంగా పరిరక్షించాలని నిర్ణయించారు. ఈ దివ్య సంకల్పంలో భాగంగా పునర్నిర్మాణం పూర్తయిన దేవాలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవాలు, శ్రీ వినాయక స్వామి, శ్రీ దాసాంజనేయ స్వామి, విగ్రహాల పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. పురాతన అభయాంజనేయ స్వామి దేవాలయానికి చెందిన ధ్వజ స్తంభాన్ని శ్రీ వినాయక స్వామి, శ్రీదాసాంజనేయ స్వామి విగ్రహాల వద్ద నిలపడం ద్వారా చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పించారు.

**పురాతన దేవాలయ పునః ప్రతిష్ఠ, పురాతన విగ్రహాల పరిరక్షణ- విశిష్టత**

దేవాలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, పురాతన విగ్రహాల పరిరక్షణ వంటి మహా పుణ్యకార్యాలు అనేక జన్మల సుకృత ఫలంగా శాస్త్రాలు పేర్కొంటున్నాయని పండితులు స్పష్టం చేశారు. ఇటువంటి దివ్య మహోత్సవాల్లో పాల్గొనడం ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఐశ్వర్యం, ఆరోగ్యం, సంతానం, విజయాలు సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. పురాతన దేవాలయాల పునరుద్ధరణ కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు; అది మన సంస్కృతి, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భావితరాలకు అందించే మహోన్నత యజ్ఞం అని చెప్పవచ్చు.



**నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు**

నంగునూరు లోని అభయాంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్ఠ, చౌడు చెరువు వద్ద వెలుగులోకి వచ్చిన నాగు వందల ఏళ్ల కిందటి గణపతి, దాసాంజనేయ విగ్రహాల పరిరక్షణ ఉత్సవాలను ఈనెల 27వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అభయాంజనీయ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ నిర్వహణ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రామ పురోహితుడు ఆదిరాల సాయినాథ శర్మ, ప్రముఖ వేద పండితుడు జన మంచి సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. 27వ తేదీన ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, మాతృకా దేవనాంది, కంకణ ధారణం, అఖండ దీపారాధన, రిత్విక్వరణం, యోగిని, వాస్తు నవగ్రహ, భద్రమండపారాధనలు, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ఠ, ఆవాహిత దేవతా హోమం, మూల మంత్ర హోమములు, జలాధివాసం, అధివాసహవనం, అవధారయులు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 28వ తేదీన ఆవాహిత దేవతా పూజ, ధాన్యాధివాసం, అధివాసహవనం, సూక్తాదిహవనం, మూల మంత్ర హోమం, పుష్ప, ఫల, శయ్యాధివాసం, అధివాసహోమం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 29వ తేదీన ఆవాహితదేవతా పూజ, యంత్ర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, కళాన్యాసము, పూర్ణాహుతి, ఆశీర్వాదము, అన్న ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# రక్తదానం -- ప్రాణదానం: 33వ సారి రక్తదానం చేసిన మోతె రాజిరెడ్డి

-ఆపదలో ఉన్న వారికి రక్తం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 26, తెలంగాణ పత్రిక




రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటం ఎంతో గొప్ప సేవ అని రెడ్ డ్రాప్ సభ్యుడు మోతె రాజిరెడ్డి అన్నారు.వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కొనరావుపేట మండ లం కనగర్తి గ్రామానికి చెందిన తుమ్మనపల్లి శ్రీనివాస్‌కు ఏ పాజిటివ్ రక్తం అవసరమని తెలియడంతో స్పందించిన మోతె రాజిరెడ్డి రక్తదానం చేశారు. ఇది ఆయన చేసిన 33వ సారి రక్తదానం.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ.. అన్నదానం, ధనదానం, విద్యాదానం మన జీవనానికి ఉపయోగపడతాయని, కానీ రక్తదానం మరో మనిషి ప్రాణాలను నిలబెట్టే మహోన్నత సేవ అని అన్నారు. ఇప్పటివరకు వ్యక్తిగతంగా 33 సార్లు రక్తదానం చేయడంతో పాటు పరోక్షంగా 1400 మందికి పైగా రక్తం అందించడంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలుస్తున్న ప్రతి రక్తదాతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల, 50 కిలోల బరువు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని సూచించారు. కేవలం 5 నిమిషాల సమయం కేటాయించి రక్తదానం చేయడం ద్వారా ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు మమత, వేణు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

-వేడుకల నిర్వహణకు రూ.5 వేల ఆర్థిక సహాయం



నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేటలో శుక్రవారం నిర్వహించిన మొహరం వేడుకల్లో యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచి సంగు పురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డికి మొహర్రం వేడుకలు జరుపుకున్న హిందూ సోదరులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మొహరం శాంతి, సామరస్యం, సోదర భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో, ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. మొహరం వేడుకల నిర్వహణ కోసం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని 'కప్ప తల్లి' ఆట



నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ లో వర్షాలు కురవాలని శుక్రవారం చిన్నారులు కప్ప తల్లి ఆట ఆడారు. వానాకాలం ప్రారంభం అయి నెల రోజులు అవుతున్నా వానలు కురవక పోవడంతో చిన్నారులు రోకలికి కప్ప కట్టుకుని ప్రతి ఇంటికి తిరిగారు. చిన్నారులు ఊరేగింపుగా తీసుకుని వచ్చిన కప్పతల్లికి ప్రతి ఇంటి వద్ద జలాభిషేకం చేశారు. భారీ వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని జలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో రైతులు వాసర బాలయ్య, జాప అంజయ్య, కొలుపుల స్వామి పాల్గొన్నారు.

# నలుగురి హత్య కేసును ఛేదించిన పోలీసులు







-నల్గొండలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దారుణ హత్యలు
-వ్యక్తిగత కక్షలు,డబ్బు,బంగారం కోసమే హత్యలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడి
-నలుగురు నిందితుల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు
-నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

(తెలంగాణ పత్రిక): జూన్ 26 నల్లగొండ:

జిల్లా కేంద్రంలోని తెలంగాణ కాలనీ, సాగర్ రోడ్డులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సభ్యులు దారుణ హత్యకు గురైన సంచలన కేసును పోలీసులు కేవలం మూడు రోజుల్లోనే ఛేదించారు.ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. హత్య కేసు ఎలా వెలుగులోకి వచ్చింది నెల 22వ తేదీ సాయంత్రం తెలంగాణ కాలనీలోని ఓ ఇంటి నుంచి తీవ్ర దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇంట్లో నలుగురు మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో గుర్తించారు. అనంతరం క్లూస్ టీం,ఫోరెన్సిక్ నిపుణులతో కలిసి ఆధారాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణంలో విచారణ చేపట్టేందుకు డీఎస్పీ కె.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో సీఐలు,ఎస్ఐలు,సీసీఎస్ సిబ్బందితో కలిపి ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజ్,సాంకేతిక ఆధారాలు,స్థానికుల సమాచారంతో దర్యాప్తు జరిపి నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. నిందితులు వీరే-హత్యలకు దారితీసిన కారణాలు సయ్యద్ అస్లాం (28) టాక్సీ డ్రైవర్,గండిపేట,హైదరాబాద్, తబస్సుం (28)అస్లాం భార్య. మహమ్మద్ సోహైల్ (26) ఆటో డ్రైవర్,కార్ మెకానిక్.హేమంత్ కుమార్ (28) జ్యువెలరీ వ్యాపారి, దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్.ప్రధాన నిందితుడు అస్లాం ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలయ్యాడు.మృతురాలు హసీనా వద్ద గతంలో అప్పు తీసుకుని, మరోసారి డబ్బు అడగగా ఆమె నిరాకరించడంతో పాటు పాత బాకీ చెల్లించాలని ఒత్తిడి చేయడంతో కక్ష పెంచుకున్నాడు.హసీనా ఇంట్లో నగదు,బంగారం,ఫిక్స్డ్ డిపాజిట్లు ఉన్నాయని తెలిసి,భార్య తబస్సుం ప్రోత్సాహంతో దోపిడీకి పథకం రచించాడు.మృతురాలి కుమార్తె బుష్రా ద్వారా ఇంట్లో డబ్బు, బంగారం ఉన్న విషయాలు తెలుసుకున్నాడు.అలాగే హసీనా కారణంగా గతంలో తమ కుటుంబానికి జరిగిన సంఘటనలపై కూడా కక్ష పెంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ముందే పక్కా ప్రణాళిక హత్యకు ముందు అస్లాం యూట్యూబ్‌లో "హత్య చేసి ఎలా తప్పించుకోవాలి?", "శవాలు ఎన్ని రోజులకు కుళ్లిపోతాయి?" వంటి వీడియోలు చూసి పక్కా ప్రణాళిక రూపొందించాడు.ఈ నెల 19న రాత్రి నల్గొండకు వచ్చి ఇంటి వద్ద వేచి ఉండి, తెల్లవారుజామున ఇంట్లోకి ప్రవేశించి దాడి చేశాడు. ముందుగా హసీనాపై కత్తితో దాడి చేసి హత్య చేశాడు.ఆమె కేకలు విని బయటకు వచ్చిన భర్త సుల్తాన్‌ను కూడా హత్య చేశాడు. అనంతరం అడ్డొచ్చిన ముజమ్మిల్‌ను కత్తితో హతమార్చాడు. మంచం కింద దాక్కున్న 12 ఏళ్ల బాలిక అఫ్రూనాను కూడా సాక్ష్యం మిగలకుండా హత్య చేశాడు. నలుగురు మృతి చెందినట్లు నిర్ధారించుకున్న తర్వాత ఇంట్లోని బంగారం,నగదు,భూమి,బ్యాంకు పత్రాలు తీసుకుని మృతదేహాలపై చద్దర్లు కప్పి ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లిపోయాడు. లిబంగారం తాకట్టు..డబ్బు తీసుకున్న నిందితులు హత్య అనంతరం దొంగిలించిన బంగారు ఆభరణాలను స్నేహితుడు సోహైల్ సహాయంతో దిల్‌సుఖ్‌నగర్ లోని శ్రీ బాలాజీ జ్యువెలర్స్ యజమాని హేమంత్ కుమార్ వద్ద తాకట్టు పెట్టి రూ.5.30 లక్షలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు రూ.3 లక్షల నగదు,ఐదు తులాల కరిగించిన బంగారు ముద్ద, మహీంద్రా మరాజో కారు,హత్యకు ఉపయోగించిన కత్తి,మూడు సెల్‌ఫోన్లు,రక్తపు మరకలు ఉన్న దుస్తులు,భూమి,బ్యాంకు పత్రాలు, పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు ఈ సంచలన కేసును అత్యంత వేగంగా ఛేదించిన డీఎస్పీ కె.శివరాం రెడ్డి,వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు,సీసీఎస్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ఐలు, సీసీఎస్ బృందం సభ్యులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు.

## మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత





-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
-డ్రగ్స్, మత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరం..
-ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం..
-పోలీస్ కమిషనర్ సునీల్ దత్
-డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి..
-అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్

(తెలంగాణ పత్రిక): జూన్ 26 ఖమ్మం

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, బాధ్యతగా కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం ఖమ్మం నగరం మమత రోడ్డు లోని వివిసి టాటా సర్వీస్ సెంటర్ నుంచి లకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, పోలీస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తో కలిసి రన్ లో కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు పాల్గొని స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో యువత పాత్ర చాల కీలకమని, యువతకు ఉపాధి కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే అప్రమత్తం కావాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని, మాదకద్రవ్యాలు, మత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరమని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వాడకం ప్రారంభించకముందే మనమంతా మేల్కొనాలని, యువత డ్రగ్స్ వంటి వాటి వైపు వెళ్లకుండా దూరంగా ఉండాలని, తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమిష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యువత దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తునమన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1908 కు సమాచారం అందించాలన్నారు. మీ వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రజలు, యువత, విద్యార్థులు, అధికారులతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు. తర్వాత "ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్స్" సెల్ఫ్ పాయింట్ వద్ద ఫోటోలు దిగడంతో పాటు సైన్ బోర్డు వద్ద సంతకాలు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు, అధికారులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతి మార్చుకోండి లేదంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్




(తెలంగాణ పత్రిక): జూన్ 26 ఖమ్మం

భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల ప్రవర్తన, ప్రస్తుతం వారు అనుసరిస్తున్న జీవన విధానంపై డీఎస్పీ ఆరా తీశారు. అలాగే, వారు ఏయే కేసుల్లో నిందితులుగా ఉన్నారో వివరాలు తెలుసుకుని, భవిష్యత్‌లో వారి ప్రవర్తన ఎలా ఉండాలనే అంశంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత నేరాలను పూర్తిగా విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని రౌడీషీటర్లకు సూచించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
-జూన్ 28న పోలియో బూత్ డే 0-5 ఏళ్ల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి



(తెలంగాణ పత్రిక): జూన్ 26 పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న 'బూత్ డే' నిర్వహిస్తున్నట్లు, ఆ తర్వాత 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల పంపిణీ కోసం జిల్లాలో 381 బూత్‌లు, 25 మొబైల్ టీమ్స్, 24 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలను సేకరించాలని, ?ముఖ్యంగా వలస కూలీలు, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగంలో పనిచేసే వారి పిల్లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండే అవకాశం ఉన్నందున, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్ల వంటి రద్దీ ప్రదేశాలలో ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రయాణికులకు కూడా సేవలందించాలని, ?ఈ ప్రక్రియలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారుల సమన్వయం తప్పనిసరి అని, ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని,అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.

## అంక్షాపూర్ లో జోరుగా అలాయ్ బలాయ్



నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):

మొహర్రం వేడుకల్లో భాగంగా సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ లో జోరుగా అలాయ్ బలాయ్ కార్యక్రమం జరిగింది. అంక్షాపూర్, మైసంపల్లి, నాగరాజు పల్లి గ్రామాల్లోని పీర్లను డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా అంక్షాపూర్ కు తీసుకు వచ్చి పీర్లతో అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. పీర్లతో అల్వా ఆడుతూ ఈ కార్యక్రమం కొనసాగింది. మూడు గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు బారులు తీరారు. దీంతో శుక్రవారం అంక్షాపూర్ లో సందడి నెలకొంది.

## కొనసాగుతున్న ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

–168 మంది విద్యార్థుల హాజరు...



నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా రాజగోపాలపేటలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎప్సెట్ హెల్ప్ లైన్ కేంద్రంలో శుక్రవారం 168 మంది విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్నారని హెల్ప్ లైన్ కేంద్రం సమన్వయకర్త, రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు శ్రీ అలుగోజు గోవర్ధన్ తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించి లాగిన్ ఐడి కేటాయించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై టీజీఈఏపిసెట్-2026 లో అర్హత సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులను అభ్యసించడానికి వీలుగా ఈ కౌన్సెలింగ్ ను ఈ నెల 27వ తేదీ వరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నిర్వహిస్తామని అలుగోజు గోవర్ధన్ తెలిపారు. సోమవారం నుండి వరకు 1,272 మంది విద్యార్థులు కౌన్సిలింగ్ కు హాజరై ధ్రువపత్రాల పరిశీలన చేయించుకున్నారని వివరించారు. కంప్యూటర్ విభాగాధిపతి అభినవ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ సిబ్బంది రాజు, పాతూరి శ్రీనివాస్ రెడ్డి, రాజమౌళి, కవిత, జ్యోతి, వైదేహి, సంతోష్, మంజుల, వాణి విద్యార్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ కౌన్సెలింగ్ లో విద్యార్థులకు చెందిన వివిధ రకాల ధ్రువపత్రాల పరిశీలన చేసి వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు చేశారు.

## వరినారుపై వానర సైన్యం దాడి

–నారు పీకి మొలకలను కొరికేసిన కోతులు





నంగునూరు, జూన్ 26(తెలంగాణ పత్రిక):

గ్రామాల్లో ఇల్లు పీకి పందిరి వేసిన వానరాలు.. ఖరీఫ్ సీజన్ మొదలవడంతో పొలాలపై పడ్డాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేంద్రంలో ఓ రైతు వరి నారు మడులపై వానర సైన్యం దండెత్తింది. అసలే వర్షాలు కురవక తగ్గిన భూగర్భ జలాలతో రైతులు నానా తిప్పలు పడుతున్నారు. ఈ స్థితిలో ఉన్న కొద్దిపాటి నీటితో పంటలు సాగు చేయాలని అనుకున్న రైతులను కోతలు చికాకు పరుస్తున్నాయి. నంగునూరుకు చెందిన రైతు నెల్లుట్ల కనకయ్య తనకు ఉన్న రెండెకరాల్లో వారి నాటు వేసేందుకు వరి నారు పోశారు. వరి నారు పెరుగుతుండడంతో నాట్లు వేసేందుకు పొలాన్ని సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ తరుణంలో కోతుల గుంపు గురు, శుక్రవారాల్లో వరి నారు మడులపై దాడి చేశాయి. వందల సంఖ్యలో మడులపై పడి వరి నారును నాశనం చేశాయి. రెండు ఎకరాలకు సరిపడా నారు పోసుకుంటే కోతుల గుంపు వచ్చి నారు అంతా పీకి ధాన్యం మొలకలు తిని నిండా ముంచాయని రైతు నెల్లుట్ల కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయల తోటలనూ, పండ్ల తోటలనూ నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

## రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్‌కు ఘన నివాళి

–సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు

కొత్తగూడెం జూన్ 26: తెలంగాణ పత్రిక.



భారత సామాజిక ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసిన, రిజర్వేషన్ విధానానికి ఆద్యుడిగా గుర్తింపు పొందిన రాజర్షి ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా పలువురు ఆయన సేవలను స్మరించుకున్నారు. 1874 జూన్ 26న మహారాష్ట్రలోని ఘాట్గే కుటుంబంలో జన్మించిన యశ్వంతరావు ఘాట్గే, అనంతరం కొల్హాపూర్ సంస్థానానికి రాజుగా బాధ్యతలు చేపట్టి సాహు మహారాజ్‌గా ప్రసిద్ధి చెందారు. చిన్ననాటి నుంచే ఆధునిక విద్య, సామాజిక ఆలోచనల ప్రభావంతో పెరిగిన ఆయన పాలనలో సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారు. మహాత్మ జ్యోతిబా పూలే ఆలోచనల ప్రభావంతో సాహు మహారాజ్ కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని భావించి వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు, వసతి గృహాలు ఏర్పాటు చేశారు. అన్ని వర్గాల వారికి విద్య అందుబాటులో ఉండేలా అనేక సంస్కరణలు చేపట్టారు. 1902 జూలై 26న కొల్హాపూర్ సంస్థానంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఆయన చరిత్రాత్మక నిర్ణయంగా నిలిచింది. ఈ నిర్ణయం భారతదేశంలో సామాజిక ప్రాతినిధ్యానికి నాంది పలికింది. అంటరానితనం నిర్మూలనకు సాహు మహారాజ్ చేసిన కృషి విశేషం. అంటరానివారికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారిపై వివక్ష చూపితే చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించారు. వెట్టిచాకిరి నిర్మూలన, మహిళా విద్య, బాల్య వివాహాల వ్యతిరేకత, కులాంతర వివాహాలకు ప్రోత్సాహం వంటి అనేక సంస్కరణలు చేపట్టారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. అంబేద్కర్ సామాజిక ఉద్యమాలకు, ఆయన ప్రారంభించిన పత్రికలకు సాహు మహారాజ్ ఆర్థిక సహకారం అందించారు. రైతుల సంక్షేమం, సహకార వ్యవస్థల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, కళలు-- సాహిత్యానికి ప్రోత్సాహం అందించడం ద్వారా కొల్హాపూర్ ప్రాంత అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారు. “రాజుగా కాకుండా ప్రజలలో ఒకరిగా జీవించిన మహనీయుడు”గా గుర్తింపు పొందిన ఛత్రపతి సాహు మహారాజ్ 1922 మే 6న మరణించినా, ఆయన ప్రవేశపెట్టిన సామాజిక న్యాయం, సమానత్వం, రిజర్వేషన్ భావనలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి.

# ఇసుక లారీలు నిలిపి వేసిన

–ధర్మారం – చెరుకూరు రోడ్డు నిర్మానం ప్రజా పోరాట సమితి, భారతీయ రాష్ట్ర సమితి (దీ=బా).

వాజేడు తెలంగాణ పత్రిక జూన్ 26:

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మారం నుండి చెరుకూరు వరకు గల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రజా పోరాట సమితిడ దీతీం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వాజేడు మండలం పేరూరు సర్కిల్ పరిధిలోని ఐదు గ్రామ పంచాయతీల్లో ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు మరియు అత్యవసర సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా పోరాట సమితి ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. ధర్మారం – చెరుకూరు మధ్య 9.20 కిలోమీటర్ల రోడ్డు మంజూరైందని, ఇందులో రెవెన్యూ పరిధిలో ఉన్న 6.00 కిలోమీటర్ల మేర పనులు పూర్తయినప్పటికీ, మిగిలిన 3.00 కిలోమీటర్ల రోడ్డు అటవీ శాఖ పరిధిలో ఉండటం వల్ల నిలిచిపోయిందని వివరించారు. అటవీ శాఖ అనుమతుల కోసం రూ. 47,50,000/- చెల్లించాలని ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెబుతున్నారని, అయితే డీఎఫ్ఓ (DFO) ఇప్పటికే అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తున్నా, ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ప్రజల రవాణాకు అత్యంత కీలకమైన ఈ రహదారి విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని, వర్షాకాలం ప్రారంభం కావడంతో ఈ రహదారి పరిస్థితి మరింత ఘోరంగా తయారై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా కేవలం కాలయాపన తప్ప ఎలాంటి శాశ్వత పరిష్కారం



లభించలేదన్నారు.

ముఖ్య డిమాండ్లు:

ప్రభుత్వ మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరిని వీడి, నిలిచిపోయిన 3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి. అటవీ శాఖ అనుమతులకు సంబంధించిన నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి. పజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని, రేపు ఉదయం నుంచే ఐదు పంచాయతీల పరిధిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రజా పోరాట సమితి భారతీయ రాష్ట్ర సమితి వాజేడు జూన్ 26 ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మారం నుండి చెరుకూరు వరకు గల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ కొత్తగట్టు సాంబం ముత్తేబోయిన మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు మరియు అత్యవసర సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా పోరాట సమితి ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. ధర్మారం – చెరుకూరు మధ్య 9.20 కిలోమీటర్ల రోడ్డు మంజూరైందని, ఇందులో రెవెన్యూ పరిధిలో ఉన్న 6.00 కిలోమీటర్ల మేర పనులు పూర్తయినప్పటికీ, మిగిలిన 3.00 కిలోమీటర్ల రోడ్డు అటవీ శాఖ పరిధిలో ఉండటం వల్ల నిలిచిపోయిందని వివరించారు. అటవీ శాఖ అనుమతుల కోసం రూ. 47,50,000/- చెల్లించాలని ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెబుతున్నారని, అయితే డీఎఫ్ఓ (ఐఖీూ) ఇప్పటికే అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తున్నా, ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ప్రజల రవాణాకు అత్యంత కీలకమైన ఈ రహదారి విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని, వర్షాకాలం ప్రారంభం కావడంతో ఈ రహదారి పరిస్థితి మరింత ఘోరంగా తయారై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా కేవలం కాలయాపన తప్ప ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదన్నారు. ముఖ్య డిమాండ్లు: ప్రభుత్వ మరియు అధికారుల నిర్లక్ష్య వైఖరిని వీడి, నిలిచిపోయిన 3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి.

అటవీ శాఖ అనుమతులకు సంబంధించిన నిధులను విడుదల చేయాలి

రోడ్డు నిర్మాణం చేయకుండా ఇసుక ర్యాంపుకి ఎలా అనుమతి,


ప్రజా పోరాట సమితి, దీ=బా ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపు నిలిపవేయాలి, ఎన్ని సార్లు, ప్రభుత్వంకి వినతిపత్రం ఇచ్చిన శున్యం రోడ్డు గురించి వినతిపత్రం ఇచ్చిన కనీసం, చిత్తశుద్ధి లేకుండా ఉండటం బాధాకరం, ఈ రోడ్డు కింద 8 గ్రామ పంచాయతీ ప్రజలు నివసిస్తారు, చిన్న పిల్లలు సైతం పక్కన చెరుకూరు పాఠశాల కి వేళ్తారు, గత కొద్ది సంవత్సరలో చాలా ప్రమాదాలు, ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉంది, గతలో అంబులెన్సు సైతం దారి ఇవ్వని పరిస్థితి అది గుర్తించకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది, వ్యక్తం,చేసారు, ఇసుక ర్యాంప్ లారీ లను ఆపు చేసాము

## మంచికి మారుపేరుగా నిలిచిన డాక్టర్ రమణారావు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

–సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్‌కు పలువురి అభినందనలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 26, తెలంగాణ పత్రిక

స్నేహశీలి, ఆత్మీయతకు ప్రతిరూపంగా నిలిచే ప్రముఖ వైద్యులు, సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రమణారావు పలువురు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన డాక్టర్ రమణారావు సేవా భావంతో పనిచేస్తూ ఎంతోమంది రోగులకు అండగా నిలిచారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వైద్య పరంగా సహాయం అందిస్తూ, తన సలహాలు, సూచనలతో ఎంతోమందికి ఆరోగ్య భరోసా కల్పించారు.సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసిన కాలంలో ఆసుపత్రి అభివృద్ధికి, మెరుగైన వైద్య



సేవల అందుబాటుకు కృషి చేశారని పలువురు గుర్తు చేస్తున్నారు. వృత్తి పట్ల అంకితభావం, మానవతా దృక్పథం, అందరితో ఆప్యాయంగా మెలిగే స్వభావం ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి.మంచికి మారుపేరుగా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే వ్యక్తిగా డాక్టర్ రమణారావు ప్రజల అభిమానాన్ని పొందారు. ఆయన సేవలను పలువురు ప్రశంసిస్తూ, మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా జీవిస్తూ సమాజానికి తన సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు డాక్టర్ రమణారావు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ... జన్మదిన శుభాకాంక్షలు డాక్టర్ రమణారావు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143